తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
27 ఆగష్టు 2024
సంపుటి : 02
సంచిక : 83
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## నిరుద్యోగులకు అండగా ప్రభుత్వం

### విద్యార్థుల వల్లనే తెలంగాణ పోరాటం

- నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త
- త్వరలోనే మరో 35వేల ఉద్యోగాల భర్తీ
- త్వరలోనే యూనివర్సిటీల్లో విసిల నియామకం
- తెలంగాణ అభివృద్ధే మా లక్ష్యం అన్న సిఎం
- సివిల్స్ అభ్యర్థులకు లక్ష సాయం కింద చెక్కుల పంపిణీ
- సచివాయంలో జరిగిన కార్యక్రమంలో సిఎం రేవంత్ వెల్లడి

హైదరాబాద్,
నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ఏర్పడ్డదే నిరుద్యోగుల సమస్యపై అని అన్నారు. విద్యార్థుల ఉద్యమం వల్లే రాష్ట్ర సాధన సాధ్యమైందని, నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే తమ ప్రభుత్వ -మిగతా 2 లో



## లద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాలు

### సుసంపన్నమైన లద్దాఖ్ నిర్మాణమే లక్ష్యం
### ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా

తరంగాలు-న్యూఢిల్లీ,
కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్‌కు సంబంధించి ప్రధాని మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ ప్రాంతంలో కొత్తగా ఐదు జిల్లాలు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. ఎక్స్ వేదికగా ప్రకటించారు. దీనికి సంబంధించిన కార్యచరణ త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆయన -మిగతా 2 లో

## తెలంగాణలో వాతావరణ మార్పులు

- వైరల్ ఫీవర్స్, డెంగీ జ్వరాల విజృంభణ
- ఇప్పటికే ఆరుగురు మృత్యువాత



హైదరాబాద్, తెలంగాణలో వాతావరణ మార్పులతో వైరల్ ఫీవర్స్, డెంగీ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఆస్పత్రులకు రోగులు క్యూ కడుతున్నారు. వైరల్ ఫీవర్స్‌తో ఒకే రోజు ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం గంగాదేవిపాడు -మిగతా 2 లో

## కాశ్మీర్ స్టార్ కాంపెయినర్ ప్రధాని మోడీ

### మొత్తం 40మందితో ప్రచార సారథుల జాబితా



న్యూఢిల్లీ, జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే 15 మంది అభ్యర్థుల తొలి జాబితాను సోమవారంనాడు విడుదల చేసిన బీజేపీ తొలి విడత ప్రచారంలో పాల్గొనే 40 మంది స్టార్ క్యాంపెయినర్ల జాబితాను కూడా విడుదల చేసింది. ఆ ప్రకారం జమ్మూకశ్మీర్ లీడ్ క్యాంపెయిర్‌గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉంటారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, జేపీ నడ్డా తదితరులు సైతం ఎన్నికల ప్రచారంలో -మిగతా 2 లో



## ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి

### గతంలో ఇచ్చిన హామీ మేరకు సాగాలి
### సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

తరంగాలు-హైదరాబాద్
ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ను ఉచితంగా అమలు చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఉచితమని చెప్పి.. ఇప్పుడు ఫీజులు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. అధికారులకు లక్ష్యాలు విధిస్తూ ప్రజలను వేధిస్తున్నారని విమర్శించారు. -మిగతా 2 లో



## హైడ్రా అంటేనే హడలిపోతున్న ఆక్రమణదారులు

- ఆక్రమణదారులు ఎవరైనా చర్యలు తప్పవన్న సంకేతాలు
- ప్రభుత్వంపై ప్రజల్లో భారీగా సానుకూల స్పందన
- గండిపేటలో అనుకూలంగా యువత ప్రదర్శనలు
- కొత్తగా ఇప్పుడు ఓవైసీ వంతు రావడంతో సవాళ్లు

తరంగాలు-హైదరాబాద్,
హైడ్రా.. ఇప్పుడు ఈ పేరు వింటే చాలామంది హడలిపోతున్నారు. హైదరాబాద్‌తో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో దీనిపైనే చర్చ జరుగుతోంది. ఆక్రమణల తొలగింపు పర్వాన్ని హైడ్రా గత కొన్ని వారాల ముందు నుంచే -మిగతా 2 లో



## కవిత బెయిల్‌పై నేడు సుప్రీంలో విచారణ

హైదరాబాద్,
బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టు అయిన కవిత.. ప్రస్తుతం తీహార్ జైల్లో ఉంటున్న సంగతి తెలిసిందే. ఆమె ఇటీవలే తీవ్ర అస్వస్థతకు గురికాగా, ఢిల్లీ ఎయిమ్స్‌కు తరలించి చికిత్స అందించారు. అనంతరం తిరిగి జైలుకు తీసుకొచ్చారు. ఎమ్మెల్సీ కవిత మార్చి 15వ తేదీ నుంచి తీహార్ జైల్లో ఉంటున్నారు. కవిత తరఫున ప్రముఖ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు -మిగతా 2 లో

## చెరువుల ఆక్రమణలను వదిలేది లేదు



- తెలంగాణ వ్యాప్తంగా గుర్తించి చర్యలు
- ఆధారాలతో ఎవ్వరైనా ఫిర్యాదు చేయొచ్చు
- హైడ్రా చర్యలను సమర్థించిన మంత్రి పొన్నం

హైదరాబాద్,
గ్రేటర్ హైదరాబాద్‌పరిధిలో హైడ్రా చేపట్టిన అక్రమ కట్టడాల కూల్చివేతల పై మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా.. ముందు రాజధాని నగరంలో, తరువాత అన్ని జిల్లాల్లో చెరువులు ఆక్రమణకు గురయ్యాయో వివరాలు సేకరించి వాటిని పునరుద్ధరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. భౌగోళిక పరిస్థితుల్లో వాతావరణ -మిగతా 2 లో

## పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల కిరాతకం

### ప్రయాణికులపై దుండగుల కాల్పులు
### 23 మంది దుర్మరణం చెందినట్లు గుర్తింపు



లాహోర్
పాకిస్థాన్‌లో దారుణం చోటుచేసుకుంది. కొందరు సాయుధులు రహదారిని అడ్డగించి, వాహనాల నుంచి ప్రయాణికుల్ని కిందికి దింపేసి కాల్పులు జరిపారు. బలూచిస్థాన్ లోని ముసాఖెల్ జిల్లాలో సోమవారం జరిగిన ఘటనలో 23 మంది ప్రాణాలు కోల్పోయారని డాన్ -మిగతా 2 లో

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# నిరుద్యోగులకు అండగా ప్రభుత్వం

(మొదటి తరువాయి)

లక్ష్యమని అన్నారు. 90 రోజుల్లో 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశా మని, మరో 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతున్నామని ఆయన ప్రకటించారు. సరైన సమయం లో నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. గ్రూప్-1, 2, 3 కావచ్చు..ఇతర ఉద్యోగాలు కావచ్చు.. ఖాళీలను బర్తీ చేసేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఇక విద్యార్థులు, కంపెనీల మధ్య గ్యాప్ వస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు తాము నియామకాలు చేపడితే వాయిదా వేయాలని అంటున్నారని విపక్ష బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. వాళ్ల ఉద్యోగాలు పోయాకే నిరుద్యోగులు గుర్తుకొచ్చారని ఎద్దేవా చేశారు. విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూశారని మండిపడ్డారు. 90 రోజుల్లో 30 వేల మందికి నియామక పత్రాలు అందించామని ప్రస్తావించారు. దుక్కల్లాగా ఉన్న బావ, బామర్ధులు నిరుద్యోగ యువత కోసం అమరణ నిరాహారదీక్ష చేయాలని రేవంత్ విమర్శిం చారు. మా ప్రభుత్వం కష్టపడి చదువుతున్న విద్యార్థుల కోసం పని చేస్తోంది. పదేళ్లలో అధికారం కోసం పని చేసి ఇవాళ వాళ్లు రాజకీయ నిరుద్యోగులుగా మిగిలిపోయారు. మా కోసం మేము పని చేయము. మా కర్తవ్యం తెలంగాణ సమాజం కోసం కష్టపడి చేయడం అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సెక్రెటరీయేట్‌లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఈ సాయాన్ని అందజేశారు. మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మందికి రూ.1 లక్ష చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ సాయంతో ఈపథకం కింద సాయం అందించారు. గత ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏంటో పదేళ్లు కళ్లారా చూశామని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్ సర్వెంట్లు కావాలని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు. సివిల్స్ ఉత్తీర్ణులై రాష్ట్ర ప్రతిష్టను పెంచాలని, మెయిన్స్‌లో ఉత్తీర్ణులైతే మళ్లీ ఆర్థికసాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. ఇక 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు పతకాలు వచ్చేలా కృషి చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. సచివాలయంలోకి ఎవరూ రాకుండా గతంలో పోలీసు పహారా ఉండేదని, గత ప్రభుత్వం నిరుద్యోగుల గురించి ఆలోచన చేయలేదని విమర్శించారు. నైపుణ్యాలు లేకపోవడంతోనే నిరుద్యోగ సమస్య పట్టిపీడిస్తోందని అన్నారు. యంగ్ ఇండియా వర్సిటీ ద్వారా 2 వేల మందికి శిక్షణ ఇస్తామని, యంగ్ ఇండియా వర్సిటీలో ఏటా 20వేల మందికి శిక్షణ ఇస్తామని వెల్లడించారు. వచ్చే విద్యాసంవత్సరంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తామని, ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ సిద్ధమవుతాయని అన్నారు. అయితే గత ప్రభుత్వం వర్సిటీలను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. త్వరలో అన్ని వర్సిటీలకు నూతన వీసీలను నియమిస్తామని సీఎం రేవంత్ తెలిపారు. వర్సిటీల్లోని అన్ని ఖాళీ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని, కొందరు ఉద్దేశపూర్వకంగానే నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారని, రాజకీయ లబ్ది కోసమే నిరుద్యోగులను వాడుకుంటున్నారని అన్నారు. ఉద్యోగ అర్హత పరీక్షలను వాయిదా వేస్తే నిరుద్యోగులకే నష్టమని, నిరుద్యోగులు చెప్పింది వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, తమ ప్రాధాన్యత రైతులు, విద్యార్థులేనని రేవంత్ పేర్కొన్నారు.

# తెలంగాణలో వాతావరణ మార్పులు

(మొదటి తరువాయి)

గ్రామంలో ఈదుపుగంటి సామ్రాజ్యం (67) అనే మహిళకు వారం కింద జ్వరం రావడంతో ఆస్పత్రిలో చేరారు. అక్కడి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. అటు, ఇదే మండలం బ్రహ్మళకుంటకు చెందిన బానోతు కృష్ణ (50)కు వారం కింద ప్లేట్‌లెట్స్ పడిపోవడంతో కల్లూరులోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. రెండు రోజుల కిందటే ఇంటికి వచ్చి పొలం వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రాణాలు కోల్పోయాడు. అలాగే, కామారెడ్డి - సదాశివనగర్ మండలంలోని భూంపల్లికి చెందిన మనస్విని (11)కి జ్వరం రాగా కుటుంబ సభ్యులు కామారెడ్డి పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలించాలని వైద్యులు సూచించారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ తీసుకొస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలు కోల్పోయింది. అటు, ఇదే కామారెడ్డి - సదాశివనగర్‌లో నరేశ్ (29) అనే వ్యక్తి డెంగీతో మృతి చెందాడు. అలాగే, కరీంనగర్ - ధర్మారం మండలం నందిమేడారం గ్రామానికి చెందిన నేరెళ్ల ప్రశాంత్ (26) జ్వరంతో ప్రాణాలు కోల్పోయాడు. ఇతను స్థానికంగా చికిత్స తీసుకున్నా తగ్గకపోవడంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పరీక్షలు చేయించుకున్నాడు. ఈ క్రమంలోనే తీవ్ర అస్వస్థతకు గురి కాగా కరీంనగర్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే చనిపోయాడు. మరోవైపు, మహబూబాబాద్ - కొత్తగూడ మండలం హనుమాన్ తండాలో రాజేందర్, సంధ్య దంపతులు హైదరాబాద్‌లో కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈ దంపతులు కుమార్తెకు 5 రోజుల కిందటే జ్వరం వచ్చి తగ్గింది. స్వగ్రామంలో పని ఉందని కూతురితో కలిసి వెళ్తుండగా.. దారిలో జ్వరం ఎక్కువై ఫిట్స్ వచ్చింది. ఈ క్రమంలోనే ఆమెను నర్సంపేటకు తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే చనిపోయినట్లు తల్లిదండ్రులు తెలిపారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వైరల్ ఫీవర్స్, డెంగీ జ్వరాలతో రోగులు ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు. ఇదే అదనుగా కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు ప్రతి జ్వరాన్ని డెంగీ అని చెప్పి చికిత్స కోసం భారీగా వసూలు చేస్తున్నాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు హెచ్చరిస్తున్నారు.

# హైడ్రా అంటేనే హడలిపోతున్న ఆక్రమణదారులు

(మొదటి తరువాయి)

చేపట్టగా.. హీరో నాగార్జునకు చెందిన హైదరాబాద్‌లోని ఎన్ కన్వెన్షన్‌ను కూడా హైడ్రా కూల్చివేయడంతో ఇప్పుడు అందరి దృష్టి దీనిపైనే ఉంది. రాజకీయ పార్టీలు కూడా విభిన్న రీతిలో దీనిపై స్పందిస్తున్నాయి. కాగా హైడ్రా బుల్డోజర్లు ఎప్పుడు తమ కట్టడాలు కూల్చేస్తాయో అని హైదరాబాద్‌లోని చాలా మంది టెన్షన్ పడుతున్నారు. హైడ్రాతో ప్రభుత్వం పొలిటికల్ గేమ్ ఆడుతోందని విపక్షాలు విమర్శిస్తుంటే.. ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా.. తగ్గేదేలే అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తేల్చేశారు. అటు ఆక్రమణల తొలగింపునకు హైడ్రా చేపడుతున్న కూల్చివేతలకు కొన్ని వర్గాల నుంచి మద్దతు లభిస్తోంది. కెసిఆర్ హయాంలోనే ఎన్ కన్వెషన్ కూలుస్తారని అనుకున్నారు. కానీ ఏదో మతలబు జరగడంతో ఆగిపోయింది. నాగార్జున కూడా ఇక తనకు ఢోకా లేదని,కెసిఆర్‌తో అంటకాగారు. ఈ క్రమంలో ఇప్పుడు హైడ్రా నిర్ణయాలపై రాష్ట్ర వ్యాప్తంగా మద్దతు లభిసతోంది. ఎవరు ఆక్రమణ దారులైనా చర్యలు తీసుకోండని ప్రజల్లో సానూకూలత వస్తంది. రేవంత్ సర్కార్ నిర్ణయాలకు ప్రజలు జేజేలు పలుకుతున్నారు. ఈ క్రమంలో హైడ్రాకు మద్దతుగా గండిపేట వెల్ఫేర్ సొసైటీ సపోర్ట్ వాక్ నిర్వహించింది. ఈ సపోర్ట్ వాక్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ప్రజలు మద్దతు తెలిపారు. ఈ వాక్‌లో భారీగా స్థానికులు, విద్యార్థులు, యువత, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు. చెరువులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ మనది హైడ్రా మనందరిదీ అనే నినాదాలు చేశారు. హైదరాబాద్ లో అక్రమకట్టడాలను హైడ్రా కూల్చివేస్తుండటంతో.. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. తమ కట్టడాలను కూడా కూల్చివేస్తారా? అని భయపడుతున్నారు. హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ తోపాటు పలువురి అక్రమకట్టడాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. దీంతో సోషల్ మీడియాలో హైడ్రా కూల్చివేతలపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. చెరువులను కబ్జా పెట్టి నిర్మించారంటూ పలువురు.. అక్రమ నిర్మాణాలకు సంబంధించిన వీడియోలను పోస్ట్ చేస్తున్నారు. ఇందులో ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసికి చెందిన బిల్డింగ్‌లు కూడా ఉన్నాయి. బండ్లగూడలోని ఫాతిమా ఒవైసీ కాలేజీని హైడ్రా కూల్చివేస్తుందని వార్తలు వస్తుండటంతో ఆయన స్పందించారు. 'పేదలకు ఉచిత విద్యనందించేందుకు 12 బిల్డింగ్‌లు నిర్మించా. కొందరు వీటిపై వక్రదృష్టి పెట్టారు. గతంలో నాపై కాల్పులు జరిగాయి. కావాలంటే మళ్లీ బు÷-లలెట్ల వర్షం కురిపించండి. కత్తులతో దాడి చేయండి. కానీ పేదల విద్యాభివృద్ధి కృషికి అడ్డుపడ కండి' అని అక్బరుద్దీన్ ఒవైసీ తీవ్రంగా స్పందించారు. ఇక, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డిలు తమ కాలేజీలను చెరువులను కబ్జాచేసి కట్టారని ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ క్రమంలో వాటిని కూడా హైడ్రా కూల్చివేసేందుకు సిద్ధమైతున్నట్లు సమాచారం. ఎవరు ఎంత ఒత్తిడి తెచ్చినా చెరువులు అక్రమించిన వారి భరతం పడతామని సిఎం రేవంత్ రెడ్డి కూడా స్పష్టం చేశారు. అధర్మం ఓడాలంటే యుద్ధం త ప్పదన్న కృష్ణుడి మాటలు తనకు స్ఫూర్తినిచ్చాయని సిఎం రేవంత్ రెడ్డి చెప్పారు. శ్రీకృష్ణ భగవానుడి బోధనానుసారం చెరువులను కాపాడుతున్నామని ఆయన తెలిపారు. మహానగరంలో చెరువులను చెరబట్టిన వారిపై ఉక్కుపాదం మోపుతున్నామని సిఎం రేవంత్ వెల్లడించారు. నిజాం ఆనాడే హైదరాబాద్‌ను లేక్ సిటీగా గుర్తించి గొలుసుకట్టు చెరువుల నిర్మాణాలు చేపట్టారని సిఎం రేవంత్ తెలిపారు. కరువు వచ్చిన సమయంలో గండిపేట, ఉస్మా న్ సాగర్ హైదరాబాద్ దాహార్తిని తీర్చుతున్నాయని, కానీ, కొందరు ధనవంతులు చెరువుల పక్కనే ఫాంహౌస్‌లు కట్టుకొని, ఆ నాలాలు గండిపేటలో కలిపారని, ఇప్పుడు వాటిని తాగునీటిగా ఉపయోగించేందుకు ఇబ్బందిగా మారిందని సిఎం రేవంత్ తెలిపారు.

# చెరువుల ఆక్రమణలను వదిలేది లేదు

(మొదటి తరువాయి)

కాలుష్యం నుండి వాతావరణాన్ని పరిరక్షించుకోవడానికి, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి గతంలో ఉన్న చెరువులకు ప్రభుత్వ లెక్కలకు రికార్డులకు అనుగుణంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా చెరువుల పరిరక్షించుకోవాలని స్వచ్ఛంద సంస్థలకు, గతంలో ఇక్కడ చెరువు ఉండే అని తెలిసిన వారు స్థానికులు ఎవరైనా పోలీసు, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే పని.. చెరువుల పరిరక్షణ స్థానికులదేనని అన్నారు. ప్రభుత్వానికి ఎవరి మీద రాజకీయ కక్ష



సాధింపు లేదని తేల్చి చెప్పారు. హైడ్రాకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుంది.. ప్రభుత్వం చేస్తున్న పనిని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు హర్శిస్తున్నారన్నారు. ఎవరికైనా అన్యాయం జరిగింది అంటే న్యాయ స్థానాలు ఉన్నాయని అన్నారు. చెరువుల పరిరక్షకులు అందరూ ఎక్కడెక్కడ అక్రమణకు గురయ్యాయో వాటి ఆధారాలు సంబంధిత అధికారులకు ఇవ్వాలన సూచించారు. 33 జిల్లాల్లో ఎక్కడైనా గ్రామాలు, మండలాలు,పట్టణాలు, మున్సిపాలిటీ చెరువులు ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాల్లో మీకు ఉన్న అవగాహన, ఆలోచనను ప్రభుత్వం దృష్టికి తీసుకురండని పిలుపునిచ్చారు. ప్రజలంతా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

# లద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాలు

(మొదటి తరువాయి)

పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా..'సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన లద్దాఖ్‌ను నిర్మించేందుకు ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఐదు కొత్త జిల్లాలు ఏర్పాటు చేయాలని కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్ణయించింది. షామ్, నుబ్రా, జన్‌స్కర్, ద్రాస్, చాంగ్‌థాంగ్ అనే ఐదు జిల్లాలను త్వరలో ఏర్పాటు చేయనున్నాం. దీని ద్వారా పాలన మరింత పటిష్టం అవుతుంది. ఇకపై ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఫలాలు మెరుగ్గా అందుతాయి. లద్దాఖ్ ప్రజలకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం' అని రాసుకొచ్చారు. 2019లో అప్పటి ఎన్డీయే ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసి జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. ఒకటి జమ్మూకశ్మీర్ అయితే మరొకటి లద్దాఖ్. అప్పట్నుంచి లద్దాఖ్ ప్రాంతంలో లేహ్, కార్గిల్ అనే రెండు జిల్లాలు మాత్రమే ఉన్నాయి. ఈ ప్రాంతం కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలో ఉంటుంది. ఈ సందర్భంగా లద్దాఖ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రధాని మోదీ ఓ ట్వీట్ చేశారు.

# కాశ్మీర్ స్టార్ కాంపెయినర్ ప్రధాని మోడీ

(మొదటి తరువాయి)

కీలకంగా ఉంటారు. కాగా, స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రుల పేర్లను కూడా ప్రకటించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ, హిమాచల్ ప్రదేశ్ సీఎం జైరామ్ ఠాకూర్ తొలిదశ ప్రచారంలో పాల్గొంటారు. బీజేపీ మాజీ ప్రధాన కార్య దర్శి, ఇటీవలే జమ్మూకశ్మీర్ ఎన్నికల ఇన్‌చార్జిగా నియమితులైన రామ్ మాధవ్, జమ్మూకశ్మీర్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జి తరుణ్ చుగ్, జమ్మూకశ్మీర్ బీజేపీ చీఫ్ రవీందర్ రైనా, ఎంపీ జుగల్ కిషోర్ శర్మ, రాజ్యసభ సభ్యుడు గులాం అలీ ఖతన, ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) అశోక్ కౌల్, జమ్మూకశ్మీర్ బీజేపీ ఉపాధ్యక్షుడు సోఫి యూసుఫ్ సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. 90 మంది సభ్యుల జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి మూడు విడతలుగా సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న పోలింగ్ జరుగుతుంది. అక్టోబర్ 4న ఫలితాలు వెలువడతాయి. 2019లో 370వ అధికరణ రద్దు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా రాష్ట్రాన్ని విభజించిన తరువాత జమ్మూకశ్మీర్‌లో జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవే కావడం విశేషం.

# కవిత బెయిల్‌పై నేడు సుప్రీంలో విచారణ

(మొదటి తరువాయి)

వినిపించనున్నారు. దీంతో ఈసారి కవితకు బెయిల్ తప్పకుండా వస్తుందనే నమ్మకంతో బీఆర్ఎస్ నాయకత్వం ఉంది.కవిత మార్చిలో జైలుకు వెళ్లగా.. జూలై 16న తొలిసారి అస్వస్థతకు గురయ్యారు. అప్పుడు కవితను ఢిల్లీలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. రెండు రోజుల తర్వాత 18న ఆమెను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరచగా, తనకు ఎదురవుతున్న అనారోగ్య సమస్యలను జడ్జి కావేరి బవేజా దృష్టికి తీసుకెళ్లారు. కవిత విజ్ఞప్తి మేరకు ఢిల్లీ ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలకు అనుమతి ఇచ్చారు. అప్పటి నుంచి ఆమె ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడలేదు. జైలు వైద్యులే ఆమెకు వైద్యం అందిస్తున్నారు. మళ్లీ ఆగస్టు 22న కవిత అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఢిల్లీ ఎయిమ్స్‌కు కవితను తరలించి.. ఆమె భర్త అనిల్ సమక్షంలో వైద్య పరీక్షలు చేశారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల సమయంలో తిరిగి జైలుకు తరలించారు. ఆమె సుమారు ఐదున్నర నెలల నుంచి జైలులోనే ఉన్నారు. జైలుకు వెళ్లిన తర్వాత ఆమె సుమారు 11 కేజీల బరువు తగ్గారు.

# ఎల్‌ఆర్‌ఎస్‌ను ఉచితంగా అమలు చేయాలి

(మొదటి తరువాయి)

ఎల్‌ఆర్ఎస్ ఉచితంగా అమలయ్యేలా చూసే బాధ్యత భారాస తీసుకుంటుందన్నారు. ఎన్నికలకు ముందు అన్ని ఫ్రీ అన్నారు.. ఇప్పుడేమో ప్రతిదానికి ఫీజులు వసూలు చేస్తున్నారంటూ హరీశ్‌రావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఎల్‌ఆర్‌ఎస్(భూముల క్రమబద్ధీకరణ) పథకాన్ని పూర్తి ఉచితంగా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. ఒకవైపు రుణమాఫీ కాక, రైతు బంధు రాక రైతన్నలు ఆవేదన చెందుతుంటే, మరోవైపు విషజ్వరాలతో సామాన్య ప్రజలు ఆసుపత్రుల పాలై, ఖర్చులు భరించలేక అల్లాడుతున్నారు. ఇలాంటి ప్రధానమైన సమస్యలను పరిష్కరించి ప్రజలకు భరోసా ఇవ్వాల్సిన మీ ప్రభుత్వం, ఎల్‌ఆర్‌ఎస్ ఫీజులు వసూలు చేయాలని కలెక్టర్ స్థాయి నుంచి పంచాయతీ సెక్రెటరీ వరకు ఉన్న యంత్రాంగం మీద తీవ్ర ఒత్తిడి చేస్తున్నది. పంచాయతీ సెక్రెటరీలు, బిల్ కలెక్టర్లు రోజుకు మూడు నాలుగు సార్లు ఫోన్లు చేస్తూ ప్రజలను వేధిస్తున్నారు. ఫీజులు చెల్లించకుంటే లేఅవుట్లు రద్దు చేస్తామంటూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నారు. డిమాండ్ నోటీసులు ఇస్తూ టా÷-గ్గ÷ట్లు పెట్టి మరీ మొత్తం 15వేల కోట్లు వసూళ్లు చేయాలని ఆదేశాలివ్వడమంటే ప్రజల రక్తమాంసాలను పీల్చడమే. మీ ప్రభుత్వ దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

# పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల కిరాతకం

(మొదటి తరువాయి)

మీడియా సంస్థ వెల్లడించింది ముసాఖెల్ జిల్లాలోని రరాషమ్‌లోని రహదారిపై ఈ ఘటన చోటుచేసుకుంది. కొందరు సాయుధులు దారిని అడ్డగించి, అటుగా వస్తోన్న బస్సులు, ట్రక్కుల్లో నుంచి ప్రయాణికుల్ని దింపి, వారి గుర్తింపు తనిఖీ చేశారు. తర్వాత వారిపై కాల్పులు జరపడంతో 23 మంది మృతి చెందారు. అంతేగాకుండా వాహనాలకు నిప్పుపెట్టారు. పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన ప్రయాణికులే లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు మీడియా పేర్కొంది. పోలీసు ఉన్నతాధికారులు కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. బలూచిస్థాన్ ముఖ్యమంత్రి సర్ఫరాజ్ బుగ్టీ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలోనూ ఈ తరహా ఘటనలు చోటుచేసుకున్నాయి. గతేడాది అక్టోబర్‌లో పంజాబ్‌కు చెందిన ఆరుగురు కూలీలను గుర్తుతెలియని సాయుధులు కాల్చి చంపారు.

# తీన్మార్ మల్లన్నకు మంత్రి పదవి కల్పించాలి

# 42% రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి

**-బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తీవ్రంగా డిమాండ్ చేస్తూ తీన్మార్ మల్లన్నకు మంత్రి పదవి ఇవ్వాలని. బీసీ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, పొదిల శ్రీనివాస్, కొమ్ము శ్రీనివాస్ మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న మీడియా రంగంలో అంచలంచలుగా ఎదుగుతూ, ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ, అనేక కేసులను తట్టుకుని, మిడత పట్టిన పటువైన నేతగా పేరు తెచ్చుకున్నారు. మల్లన్నకు బడుగు బలహీన వర్గాల సమస్యలు పూర్తిగా అవగాహన ఉన్న సామాజిక సేవకుడు. ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికై, రాజకీయ రంగంలో కీలక స్థానానికి చేరుకున్నారు. అన్ని సామాజిక ప్రజలు ఉద్యోగులు తీన్మార్ మల్లన్నకు మంత్రి పదవి కట్టబెట్టడం ద్వారా బీసీల తో పాటు అన్ని కులాల సామాజిక వర్గాలతో పాటు నిరుద్యోగులకు, ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగులకు ప్రాతినిధ్యం ప్రాముఖ్యతను పెంచుతుందని కోరుతున్నారు. అలాగే, బీసీలకు ఇప్పటి ప్రభుత్వం వాగ్దానం చేసిన 42% రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని, ఇది బీసీలకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. 42% రిజర్వేషన్ల అమలు వల్ల బీసీ వర్గాలకు కలిగే ప్రయోజనాలు: 1. విద్యలో అవకాశాలు: విద్యాసంస్థల్లో బీసీలకు మరింత అవకాశాలు లభిస్తాయి, తద్వారా వారు ఉన్నత విద్యను సాధించవచ్చు. 2. ఉద్యోగ అవకాశాలు: ప్రభుత్వ రంగంలో ఉన్న ఖాళీల్లో బీసీలకు మరింత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి, వారి ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. 3. రాజకీయ ప్రతినిధ్యం: రాజకీయాలలో బీసీలకు సముచిత ప్రతినిధ్యం లభించి, వారి హక్కులు, అవసరాలు మెరుగ్గా ప్రతిబింబిస్తాయి. 4. ఆర్థిక అభివృద్ధి: రిజర్వేషన్ల ద్వారా బీసీ వర్గాలకు ఆర్థికంగా మద్దతు పెరుగుతుంది, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి, పేదరికం తగ్గుతుంది. ఈ డిమాండ్లు ప్రజా ప్రయోజనాల పట్ల ప్రభుత్వం తక్షణమే స్పందించి, తీన్మార్ మల్లన్నకు మంత్రి పదవి ఇవ్వాలని, అలాగే 42% రిజర్వేషన్ల అమలు వెంటనే ప్రారంభించాలని బలుగురు శ్రీనివాస్, బంటు శ్రీనివాస్, ఉబ్బ పెల్లి కాశయ్య, ఎస్.కె అబ్దుల్లా, వల్లాల అమృతా రెడ్డి ,గొట్టిముక్కల లక్ష్మణాచారి, టాగూర్ రామకృష్ణ పత్రికా ద్వారా విజ్ఞప్తి చేసినారు .

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న బండ్రు శోభరాణి భాస్కర్





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
కుత్బుల్లాపూర్ నియోజవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నా అయ్యప్ప స్వామి దేవస్థానంలో జరిగినా కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ మహిళా కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతిరెడ్డి, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కునం శ్రీశైలంగౌడ్, యాదవ సంఘం సభ్యులు మరియు తధితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ నాట్యకారిణి అవార్డు అందుకున్న బిందుశ్రీ



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
హైదరాబాద్ రవీంద్ర భారతిలో మైథిలి ఆర్ట్ అసోసియేషన్ వారు నిర్వహించిన అవార్డు ఫంక్షన్ లో యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన తండ పాండు కళ్యాణిల కూమార్తె బిందుశ్రీ కీ ఉత్తమ నాట్య కారిణిగా అవార్డు మరియు ప్రశంసపత్రంను అందుకోవడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో బిందుశ్రీ నాట్య గురువు రమేష్ రాజ్, మరియు భిందుశ్రీ తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నగౌరయిపల్లి గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తా

**-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
చిన్న గౌరాయపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చిన్న గౌరయిపల్లి గ్రామంలో సోమవారం రోజు వాటర్ ప్లాంట్ ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బీర్ల ఐలయ్యకి వినతిపత్రం అందజేశారు. చిన్న గౌరాయపల్లిని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామా ప్రజలు తదితరులు, పాల్గొన్నారు.

# గుడ్షేపర్డ్ స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఐడిపిఎల్ ఇందిరా గాంధీ నగర్ లో ఉన్న గుడ్ శపర్డ్ స్కూల్ లో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు రాధ-కృష్ణుడి ల వేషాదారణలతో అలరించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఐడిపిఎల్ ఇందిరాగాంధీ నగర్ లో నీరుడి శివ-అనూష దంపతుల కుమార్తె హర్షిని రాధ వేషంతో సందడి చేసింది. చిన్నారి వేషదారణ చూసి స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# వీరభద్ర యాదవ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**-కీర్తిశేషులు నక్కల లక్ష్మయ్య జ్ఞాపకార్థం కుమారుడు నక్కల జగదీష్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ**





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం నల్గొండ చౌరస్తాలోని రామాలయం గుడి ప్రాంగణంలో ఉన్న వీరభద్ర యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ గోపాలకృష్ణ ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగినవి. వీరభద్ర యాదవ సంఘం అధ్యక్షులు వల్లపు బాలమల్లు ప్రధాన కార్యదర్శి నక్కల జగదీష్ యాదవ్ ఆధ్వర్యంలో ఉదయం నుండి నవగ్రహ పూజతో ప్రారంభమై స్వామివారికి అభిషేకం, హెూమం, శ్రీ కృష్ణ వ్రతం ఘనంగా నిర్వహించడం జరిగింది. కీర్తిశేషులు నక్కల లక్ష్మయ్య జ్ఞాపకార్థం కుమారుడు వీరభద్ర యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి నక్కల జగదీష్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ ఏర్పాటుచేసిన కార్యక్రమానికి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ యాదవ సంఘం నాయకులు శెట్టి బాలయ్య యాదవ్ నక్కల ఆదినారాయణ పాల్గొని అన్న వితరణ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పట్టణం పుర ప్రముఖులు ప్రజలు హాజరై స్వామి వారి దర్శనం చేసుకోవడం జరిగింది. యాదవులతో పాటు అన్ని సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో యాదవ సంఘం ఉపాధ్యక్షుడు కడారి మల్లేష్ కోశాధికారి కృష్ణస్వామి కార్యవర్గ సభ్యులు కడారి పర్వతాలు రాసాల బాలరాజు కడారి వీరమల్లు వల్లపు అశోక్ కడారి రమేష్ గుండెబోయిన సురేష్ నాయని కృష్ణమూర్తి అల్లం ఆంజనేయులు కొత్త మల్లేష్ రాసాల బాలయ్య నక్కల రాములు తదితరులు పాల్గొన్నారు.

# 29న రుణమాఫీ కోసం కలెక్టరేట్ ముందు ధర్నా

**-రైతుబంధు అమలు చేసి రైతులను ఆదుకోవాలి**
**-విలేకరుల సమావేశంలో జూలకంటి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఈనెల 29న కలెక్టరేట్ల ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 42 వేల కోట్ల రూపాయలతో రెండు లక్షల లోపు రుణాలు తీసుకున్న రైతులందరికీ మాఫీ చేస్తామని ఎన్నికల ముందు ప్రకటించారని, కానీ కేవలం 17 వేల కోట్లు మాత్రం మాఫీ చేశారని తెలిపారు 50 శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ కాలేదన్నారు. ముఖ్యంగా ఎన్పిఏ రైతులకు రుణమాఫీ కాలేదని వారందరికీ రుణమాఫీ చేయాలని కోరారు ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కింద రైతులకు పెట్టుబడి సహాయం అందించాలన్నారు సీజన్ ముగుస్తున్నప్పటికీ ఇప్పటివరకు పెట్టుబడి సహాయం అందించకపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రైతు భరోసా అమలకు క్షేత్రస్థాయిలో అభిప్రాయాలను కూడా సేకరించారని తక్షణమే రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం అందించి ఆదుకోవాలని అన్నారు. ఈ నెల 29న జరిగే కలెక్టరేట్ ముందు ధర్నాకు జిల్లాలోని రుణమాఫీ కానీ రైతులందరూ పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పని చేయాలని కోరారు. ప్రస్తుతం సాగర్ ప్రాజెక్టులో నిండుగా నీళ్ళు ఉండడం వల్ల సాగుకు నీటి విడుదల చేయడంతో పాటు చెరువులు కుంటలు నింపాలని డిమాండ్ చేశారు కాల్వ చివరి భూములకు నిరందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, నాయకులు పాపా నాయక్, దయానంద్, ఎల్లయ్య, , రామారావు, చాంద్ పాషా, బాషా తదితరులు ఉన్నారు.

# అన్నదాతలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**-డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గుగులోత్ నవీన్**
**-రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**
**-రైతులను రెచ్చగొడితే ఊరుకునేది లేదు**



**తరంగాలు న్యూస్ - కురవి**
అన్నదాతలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుగులోత్ నవీన్ తెలిపారు....సోమవారం ఆయన మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిదే అని తెలిపారు....కొన్ని అనవార్య కారణాలవల్ల రుణమాఫీ కానీ రైతులు ఎవరు అధైర్య పడద్దని రుణమాఫీకి అర్హులైన రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని గత ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల కాలంలో అభివృద్ధి కంటే రాష్ట్రానికి అప్పులు కుప్పగా చేశారని ప్రజా ప్రభుత్వాన్ని బద్నాం చెయ్యడం కోసమే రైతులను రెచ్చగొడుతుందని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 8 నెలలకే రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానిది ఎన్నికల ముందు ఓరుగల్లులో జరిగిన రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ ప్రకటించిన హామీలను నెరవేర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

# హైదరాబాద్ తొలి మేయర్, సంస్కరణలకు ఆద్యుడు

-కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 131వ జయంతి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ అమరవీరుల స్థూపం వద్ద, సోమవారం బీసీ జేఏసీ మరియు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 131వ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, బిజెపి నాయకులు బంటు సైదులు, బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, బీసీ జేఏసీ కో- కన్వీనర్ దాసరాజు జయరాజు మాట్లాడుతూ, కృష్ణస్వామి ముదిరాజ్ ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి, స్వాతంత్ర సమరయోధుడు, హైదరాబాద్ నగర మొదటి మేయర్, రచయిత, జర్నలిస్టు, ఆర్కిటెక్ట్ మరియు బహుజన సంఘాల నిర్మాత అని కొనియాడారు. శంకర్ నాయక్ పేర్కొన్న దాని ప్రకారం, కృష్ణస్వామి ముదిరాజ్ తన జీవితాంతం ముదిరాజ్ జాతితో పాటు బహుజనుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన మహోన్నతమైన వ్యక్తి. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చిన ఆయన, నగరానికి ఏనాడో నక్షాన్ని అందించి, తన కుటుంబం గురించి ఆలోచించకుండా, బహుజన సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని శంకర్ నాయక్ మరియు ఇతర నేతలు డిమాండ్ చేశారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు కృష్ణస్వామి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పార్టీ నేతలు, కార్య కర్తల సమక్షంలో కార్యక్రమం నిర్వహణ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, పొదిల శ్రీనివాస్, మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ కోల సైదులు ముదిరాజ్ మాట్లాడుతూ, ప్రతి ఊరులోని ముదిరాజ్ సోదరులు కృష్ణస్వామి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి జాతి ఐక్యతకు చాటి చెప్పాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ సంఘం భవనంలో నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, పాల్గొన్నారు.. శ్రీ కృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాదవ సోదరులతో కలిసి నృత్యం చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే శ్రీ కృష్ణ జన్మాష్టమి వరకు మిర్యాలగూడ యాదవ సంఘం భవనాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని పెద్దలు బీర్ల ఐలయ్య కూడా వారి సహకారం అందించాలని వచ్చే శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజు భావన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మరలా రావాలని అన్నారు .. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ యాదవ సోదరులు, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలుఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో నల్లగొండ విభాగం కార్యదర్శి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్ 60 సంవత్సరాల సందర్భంగా మిగిలిన సందర్భంగా షష్ఠప్తి ఉత్సవాలు నిర్వహణ చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా దేశంలోజరిగేటటువంటి కార్యక్రమాలు కృష్ణాష్టమి రోజే విశ్వహిందూ పరిషత్ ఆవిర్భవించడం జరిగింది ఆధారంగా చేసుకుని దేశంలో అనేక సేవా కార్యక్రమాలు విశ్వహిందూ పరిషత్ నిర్వహిస్తుంది మరియు దేశంలో జరిగేటటువంటి మతమార్పిడులను లవ్వ్యాహాదులను నివారణ చేయాలని మరియు ప్రపంచంలో దిగ్విజయమైనటువంటి అయోధ్య రామ మందిర నిర్మాణం హిందూ పరిషత్ పోరాట ఫలితమే అని అన్నారు ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్ రెడ్డి సత్సంగ ప్రభకు రాపర్తి శ్రీనివాస్ నాంపల్లి రామ్కుమార్ బజరంగబలిపురం నవీను, నాగయ్య, నాగరాజు, బాక్సింగ్ రవి, యామిని వెంకటేశ్వర్లు నీలిమహా రెడ్డి, పిట్టల రాములు, అనేకమంది పుర ప్రముఖులు దేవాలయ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్, కార్యదర్శి మందాడి లక్ష్మమ్మ, జనార్ధన్, సైదాచారి, అనేకులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నపిల్లలు కృష్ణుడు గోపికల వేషధారణలో అలరించారు. అలానే మండల కేంద్రంలో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు.

## సీసీ రోడ్డు ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తరంగాలు/పర్వతగిరి:**
సోమవారం రోజు పర్వతగిరి మండలం జమలపురం గ్రామంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సిడిఎఫ్ నిధుల ద్వారా మంజూరైన సీసీ రోడ్డును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిల్ రావు, శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో హరిజన గిరిజన గూడల్లో అభివృద్ధి సంక్షేమ పథకాలు ముందు వరుసలో ఉన్నాయని శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో అనేక సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ప్రజలకు అందుతున్నాయని శ్రీనివాస్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షే పథకాలు తీసుకొస్తున్నారని అన్నారు. శాసనసభ్యులు కేఆర్ నాగరాజు బడుగు బలహీన ప్రాంతాలకు అభివృద్ధి చేయడమే తన లక్ష్యంగా ఎమ్మెల్యే నాగరాజు పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్ రావు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం ప్రజల కోసం ఈ ప్రభుత్వం పని చేస్తుందని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లో చేపడతామని అనిల్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్, మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ అలీ, సోమవారం మాజీ సర్పంచ్ రేణుక నాగయ్య, బండి సాయిలు, బాల మల్లేశం, కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిస్తుంది

-త్రిపురారం ఏఈ రవీందర్ రెడ్డి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
అనవసరపు ఖర్చులు మానుకొని కొంతలో కొంతైనా పేదలకు వెచ్చించి అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ త్రిపురారం ఏ ఈ రవీందర్ రెడ్డి తెలిపారు సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ వారు నిర్వహిస్తున్న మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో పాల్గొని పేదలకు అన్నదానం చేశారు ఇట్టి అన్నదానం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని మిగిలిన వారు కూడా అన్నదానం చేయాల్సిందిగా ఆయన కోరారు. మిల్క్ ఆన్ వీల్స్ కార్యక్రమం కోఆర్డినేటర్ లైన్ మా చిట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అల్పాహార వితరణ కార్యక్రమం నేటికి 660 రోజున దాతలుగా త్రిపురారం ఏ ఈ రవీందర్ రెడ్డి జన్మదిన మరియు మా శెట్టి కళావతి వర్ధంతి సందర్భంగా పేదలకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ దివ్యాంగ, లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ వనిత డైమండ్ సభ్యులు మరియు లైన్ లీడర్స్ కొల సైదులు, బియ్యం నాయుడు, మాశెట్టి అశోక్, సింగు రాంబాబు, శంకర్ నాయక్, ఐ టెక్నీషియన్ రమేష్, మాశెట్టి మౌనిక, ముత్తా మానస, శంకర్ రెడ్డి, సామ శ్రీనివాస, మధు గట్టు, వెంకటేశ్వర్లు వాలంటరీ తారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## సూరారం నాలెడ్జ్ ఐకాన్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు



**కుత్బుల్లాపూర్తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం కాలనీలోని నాలెడ్జ్ ఐకాన్ పాఠశాల లో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. చిన్ని కృష్ణుల వేషంలో గోపికల వేషంలో చిన్నారులు సందడి చేశారు. బుడిబుడి అడుగులతో కోలాటాలతో ఆటపాటలతో చిన్నారులు నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సూరారం ఎస్ ఐ వెంకటేశం పాల్గొని విద్యార్థులను అభినందించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎం వై రాజేష్ కుమార్ తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల ప్రిన్సిఫల్ ఎం అరుణ ఉపాధ్యాయులు అభినందించారు.

## యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి.

-ఎస్.ఐ రమేష్ బాబు







**తరంగాలు న్యూస్ - మహబూబాబాద్**
యువత వ్యసనాలకు దూరంగా ఉండి, సన్మార్గంలో ప్రయాణించాలని నెల్లికుదురు ఎస్సై చిర్రా రమేష్ బాబు అన్నారు ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీస్ ఆదేశాలమేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలో పోలీస్ స్టేషన్స్ లో అధికారులు ఓపెన్ డ్రింకింగ్, మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ రైడ్స్ నిర్వహించడం జరిగింది. నెల్లికుదురు మండలంలోని ఎస్.ఐ రమేష్ బాబు ఆయా గ్రామాల్లో సోమవారం పర్యటించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న యువకులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని సేవిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి సేవించరాదని సూచించారు వ్యసనాలకు బానిసలుగా మారి ఈజీ మనీ కోసం లోన్ యాపులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవద్దని ఈతకు పలికారు. ఇతర అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని సూచించారు. మండలంలో పలు ప్రదేశాల్లో విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టి వాహనాల్లో గంజాయి అక్రమ బెల్లం పిడిఎస్ రైసు వంటి అక్రమ వ్యాపారాలు కొనసాగకుంట కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు అందులో భాగంగానే వాహనాల తనిఖీ చేపట్టినట్టు తెలిపారు.

## ఘనంగా తెలంగాణ ఉద్యమ కళాకారుడు, విద్యావంతుడు నల్ల కృష్ణ స్వామి 3వ వర్ధంతి



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండలం మోరిపిరాల గ్రామంలో తెలంగాణ ఉద్యమ కారుడు, ఉద్యమ కళాకారుడు,ఉన్నత విద్యావంతుడు, దండోరా ఉద్యమ శ్రేయోభిలాషి, మోరిపిరాల మాజీ విద్యాకమిటి చైర్మన్ అమరుడు నల్ల కృష్ణ స్వామి 3 వ వర్ధంతి సందర్భంగా మోరిపిరాల గ్రామంలో నల్ల కృష్ణ స్వామి చిత్రపటానికి కుటుంభ సభ్యులు మరియు యన్ కే యస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి,సమాజ వికాసానికి,సామాజిక చైతన్య అంశాల్లో పురోగతి సాధనకై కృషి చేసిన నల్ల కృష్ణ స్వామి ఆశయాల ను ప్రజలకు సమాజానికి సేవా కార్యక్రమాలను యన్ కే యస్ ఫౌండేషన్ ద్వారా విడతల వారీగా ముందుకు తీసుకెల్తామని తెలియజేయడం జరిగింది.తాను బాగ స్వామిగా శ్రేయోభిలాషిగా మంద కృష్ణ మాదిగ నేత్రుత్వంలో సాగిన మాదిగ దండోరా ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచాడని దండోరా ఉద్యమం ఫలితం ముద్దాడడం కృష్ణ స్వామి కల అని అది నేడు నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కటుంభ సభ్యులు,యన్ కే యస్ ఫౌండేషన్ డైరెక్టర్స్ నల్ల గేహలశ్రీ, నల్ల గౌతమీశ్రీ, నల్ల కల్పన,నల్ల నర్సయ్య, నల్ల మల్లమ్మ,మేడి నరేష్, మేడి మాధవి,మేడి నిహాన్స్ సాహు, నల్ల శంకర్ స్వామి, యన్ కే యస్ ఫౌండేషన్ చైర్మన్ నల్ల చంద్ర స్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ఎన్ ఎస్ ఆర్ధికర్ వర్ధంతి

**-కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పిసిసి కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్**

**-సేవా దళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టాల బాలరాజు**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** కాంగ్రెస్ సేవా దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ నారాయణ సుబ్బారావు ఆర్డికర్ 49 వర్ధంతి కార్యక్రమం జిల్లా సేవాదళ్ కార్యాలయంలో వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ ఎన్ఎస్ఆర్డికర్ 49వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది. ఆయన సేవలను కాంగ్రెస్ పార్టీకి మరువలేనివి దేశ స్వాతంత్ర ఉద్యమంలో హిందుస్థాన్ సేవాదళ్ స్థాపించి బ్రిటిష్ వారిని తరిమికొట్టే విధంగా కర్ర సాము కత్తి సాము గ్రామ గ్రామాన ప్రజలను చైతన్య పరుస్తూ బ్రిటిష్ పరిపాలన పై పోరాటం చేస్తూ శాంతి మార్గమున స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎంతో కృషి చేసినారు. కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ డాక్టర్ ఎన్ ఎస్ హార్డికర్ సేవాదళ్ వ్యవస్థాపకులు స్వతంత్ర పోరాటంలో హిందుస్థాన్ సేవాదళ్ స్థాపించి గ్రామ పట్టణాలలో అక్కడ నివసించే ప్రజలు కార్మికులు అందరినీ కలుపుకొని బ్రిటిష్ వారిని తరిమికొట్టే ప్లాన్ ప్రకారం శిక్షణ ఇచ్చుకుంటూ పోరాటం పటిష్టం చేసినారు. కర్ర సాము కత్తి సామ్ ఎన్నో విద్యలు నేర్పించి బ్రిటిష్ వారి ఆగడాలను తరిమికొట్టే విధంగా విధివిధానాలు రూపొందించిన నాయకుడు డాక్టర్ ఎన్.ఎస్.ఆర్.డి.కర్. వందేమాతరం తో ముందుకు వెళ్లి అప్పటి ప్రధానిపండిత్ జోహార్ లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో హిందుస్థాన్ సేవాదళ్ కాంగ్రెస్ సేవాదళ్ విలీనం చేసినారు. క్రమశిక్షణ రహితంగా నడిపించుటకు పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేయుటకు కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి కాంగ్రెస్ సేవాదళ్ మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ అలాగే మన మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి నాయకత్వంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో పని చేసుకుంటూ సేవదల్ కార్యకర్తలు గ్రామ గ్రామాన కాంగ్రెస్ సేవాదల్ వాలంటరీ తయారు చేయాలి కాంగ్రెస్ పార్టీ సైనికులుగా స్థానిక ఎన్నికల్లో పనిచేయాలి రాబోయే స్థానిక ఎన్నికల్లో క్రియాశీలంగా పనిచేయాలని జిల్లా నందు రాష్ట్రం నందు రాష్ట్ర ట్రైనింగ్ క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలొ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు సామల రవీందర్ కాంగ్రెస్ వార్డ్ మెంబర్ల ఫోరం అధ్యక్షులు మాజీ పల్లెర్ల యాదగిరి యాదాద్రి జిల్లా సేవాదళ్ జనరల్ సెక్రెటరీ షేక్ వాజిద్ టౌన్ సేవాదళ్ అధ్యక్షులు దాకురి ప్రకాష్ నాకోటి రాము వేషాల ఉమేష్ సోమ రవీందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు సుధా గాని మధు గౌడ్ వల్లందాస్ హరినాథ్ నరసింహ యాదవ్ కానుగంటి ప్రేమ్ కుమార్ ఎండి జానీ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ లో భారీ స్కాం

**-వైద్యం చేయకుండానే పైసలు మాయం**

**-28 దవాఖానాలపై కేసులు**



**తరంగాలు -హైదరాబాద్** పేదలకు అండగా ఉండాల్సిన ముఖ్యమంత్రి సహాయ నిధి ఖమ్మం, నల్లగొండ, కరీంనగర్ పరిధిలోనివి కావడం గమనార్హం. ఈ దందాలో ఆస్పత్రుల కరీంనగర్లో పలు ఆస్పత్రుల తీరిది.. సొమ్ము దుర్వినియోగమైంది. ప్రమేయం ఉందా..? వాళ్ల సీరియస్ గా తీసుకున్న సీఐడీడౌట్ ఫుల్గా 500 దరఖాస్తులు తీగలాగుతున్న అధికారులు పలు దవాఖానాలు వైద్యం చేయకపోయినా నకిలీ బిల్లులతో బిల్లులు డ్రా చేశారు. ఈ తరహా దందాకు పాల్పడిన 28 దవాఖానలపై సీఐడీ అధికారులు కేసులు నమోదు చేశారు. ఈ సిబ్బంది ఏమైనా వాటిలోపనిచేసే ఉద్యోగులే బిల్లులు సృష్టించారా..? దళారులెవరైనా ఉన్నారా..? దీని వెనుక ప్రత్యేకంగా ముఠాలు పనిచేశాయా..? అనే కోణంలో సీఐడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ వ్యవహారం అంతా గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనిదేనని అధికారులు చెబుతున్నారు. ఇందుకోసం ఈ 28 దవాఖానాల యజమానులను, ఉద్యోగులను సీఐడీ విచారించనుంది. దర్యాప్తు పూర్తయితే సూత్రధారులెవరు..? పాత్రధారులెవరనేది తేలనుంది. ఈ లింక్ ఎక్కడి వరకు ఉందో తేల్చే పనిలో సీఐడీ విభాగం నిమగ్నమైంది. నకిలీ బిల్లులు సృష్టించి వందల కోట్ల రూపాయలను స్వాహా చేశారనే ఆరోపణలున్నాయి. ఏడాదిన్నర క్రితం మంచిర్యాల జిల్లాలో ఈ కుంభకోణం వెలుగు చూసింది. దీంతో సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించగా నమ్మలేని నిజాలు బయటికి వచ్చాయి. సీఎంఆర్ఎఫ్ నిధులు కాజేసేందుకు ఉత్తుత్తి దవాఖానలను కూడా నిందితులు సృష్టించినట్టు కూడా తేలింది. దీంతో రంగంలోకి దిగిన సీఐడీ ముమ్మరంగా విచారణ చేపట్టింది. సుమారు 500 దరఖాస్తులు ఇలా ఉన్నాయని ప్రాథమికంగా సీఐడీ నిర్ధారణకు వచ్చింది. విచారణ ప్రారంభించగా.. ఆస్పత్రి సిబ్బంది, కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కలిసి ఈ స్కాంకు పాల్పడినట్టు సీఐడీ భావిస్తోంది.

మహబూబాబాద్

1. శ్రీ సంజీవని హాస్పిటల్
2. సిద్ధార్థ హాస్పిటల్

హైదరాబాద్

1.అరుణశ్రీ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, ఐఎస్ సదన్
2. శ్రీకృష్ణ హాస్పిటల్, సైదాబాద్
3. జనని హాస్పిటల్

రంగా రెడ్డి

1. హిరణ్య హాస్పిటల్, మీర్పేట
2. డెల్టా హాస్పిటల్, హస్తినాపురం
3. శ్రీరక్ష హాస్పిటల్,
4. ఎంఎంఎస్ హాస్పిటల్
5. ఏడీఆర్ఎం మల్టీస్పెషాలిటీ హాస్పిటల్
6. ఎంఎస్వీ ఇందిరా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
7. శ్రీసాయి తిరుమల హాస్పిటల్

నల్లగొండ జిల్లా

1. నవీన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, మిర్యాలగూడ
2. మహేశ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,

మిర్యాలగూడ

3. అమ్మ హాస్పిటల్ రైల్వేస్టేషన్ రోడ్,నల్గొండ

కరీంనగర్

1. సప్తగిరి హాస్పిటల్
2. శ్రీసాయి హాస్పిటల్,


వరంగల్

1.రోహిణి మెడికేర్ (ప్రైవేట్) లిమిటెడ్

ఖమ్మం

1. గ్లోబల్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్
2. డా.జె.ఆర్.ప్రసాద్ హాస్పిటల్
3. శ్రీవినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్
4. శ్రీసాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
5. వైష్ణవి హాస్పిటల్, సుజాత హాస్పిటల్
6. న్యూ అమృత హాస్పిటల్
7. ఆరెంజ్ హాస్పిటల్
8. మెగాశ్రీ హాస్పిటల్
9. శ్రీ శ్రీకర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,

## యాదాద్రి శ్రీలక్ష్మీ నర్సింహ స్వామిని దర్శించుకున్న నారా లోకేష్ ఓఎస్డీ సాయి చైతన్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ బాబు గారి ఓ ఎస్ డి శ్రీ సాయి చైతన్య కుటుంబ సమేతంగా సోమవారం రోజు యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకోవడం జరిగింది. వారి వెంట తల్లి ,సాయి చైతన్య అన్నయ్య స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు భువనగిరి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు కృష్ణాచారి ఆలేరు నియోజకవరం ఇంచార్జ్ రేగు బాల నర్సయ్య యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు మచ్చ నరసింహ గౌడ్ పట్టణ శాఖ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్ పట్టణ శాఖ కార్యదర్శి ముకర్ల శ్రీశైలం యాదవ్ శేషగిరిరావు దుర్గపతి కృష్ణ గౌడ్ రాజాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## 150 సంవత్సరాల పురాతన బ్రహ్మా లిపి తో ఉన్న మహిమాన్విత శివలింగం ఆవిష్కారం




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ మండలం, నందిపాడు గ్రామంలో సుమారు 150 సంవత్సరాల ప్రాచీన శివలింగం తవ్వకాల్లో బయటపడింది. ఈ శివలింగం ఐదు అడుగుల గ్రానైట్ రాయితో రూపొందించబడినదిగా, బ్రహ్మ లిపితో కూడినదిగా గుర్తించారు. చాగంటి కోటేశ్వరావు మాటల ప్రకారం, ఈ శివలింగాన్ని ఐదు వారాలు దర్శిస్తే సకల పాపాలు, దోషాలు తొలగిపోతాయని, ఈ శివలింగాన్ని ఒక్కసారి దర్శించుకుంటే 1000 శివలింగాలు దర్శించుకునే పుణ్యం లభిస్తుందని స్థానికులు విశ్వసిస్తున్నారు. గ్రామస్తులు చెబుతున్న వివరాల ప్రకారం, నందిపాడు ప్రాంతంలో గతంలో అనేక ఆలయాలు మరియు కోనేరులు ఉండేవి. ఈ శివలింగం మహిమాన్వితమైందని భావిస్తూ, అందరూ కలిసి శివలింగానికి భవ్యమైన గుడి నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. పురావస్తు శాఖ, ప్రభుత్వం, మరియు శివ భక్తులు ఈ విషయంపై స్పందించి, ప్రతిరోజు పూజలు చేస్తూ ధన్యులుగా ఉండాలని కోరుకుంటున్నారు. శివభక్తులు, హిందూ బంధువుల సహకారంతో ఈ శివలింగానికి నవ్యమైన గుడి నిర్మాణం త్వరలోనే పూర్తవుతుందని ఆశిస్తున్నారు.

## భువనగిరి షాది ఖానా చైర్మన్ ఏజాస్ ను సన్మానించిన మైనార్టీ సంఘం అధ్యక్షులు, జర్నలిస్ట్ షానూర్ బాబా



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో మైనార్టీ షాదిఖానకు నూతన చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికైన మొహమ్మద్ ఎజాస్ మరియు డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ మాజీద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం రోజున తెలంగాణ మైనార్టీ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు మహమ్మద్ షానూర్ బాబా ఆధ్వర్యంలో నూతన చైర్మన్ కు, డైరెక్టర్ కు శాలువతో సత్కరించి, మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ సంఘం అధ్యక్షుడు షానూర్ మాట్లాడుతు మైనారిటీ,బడుగు బలహీన వర్గాల, ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద కుటుంబాలకు షాది ఖానాను అన్ని మౌలిక వసతులు కల్పించి, అందుబాటులో తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటి సంఘం నాయకులు మొహమ్మద్ జలీల్,ఆజాం, హనీఫ్, ఆరిఫ్, ఏజాజ్, సిద్దిక్,పాషా, ఇబ్రహీం, నదీమ్, ఇమ్రాన్,బియబాని, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## జిట్టా బాలక్రిష్ణ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, మాజీ ముఖ్యమంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి,తుంగతుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్ కుమార్,వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి సోమవారం రోజు హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చాలా రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిట్టా బాలక్రిష్ణ రెడ్డిని పరామర్శించారు. వీరితోపాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కలకత్తా హత్యాచార ఘటనలు పునరవృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**-టి.జుడా. రాష్ట్ర చైర్ పర్సన్ డాక్టర్ దుబ్యాల శ్రీనాథ్**
**-ఏకశిలా పార్కులో జూనియర్ డాక్టర్లు, విద్యార్థుల ర్యాలీ**




**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి:** పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలో గల ఆర్ జి కార్ ఆస్పత్రిలో ట్రైనీ వైద్యురాలీ పై జరిగిన అత్యాచారం, హత్య ఘటన చాలా అమానుషమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపట్టి విద్యార్థినులకు, స్త్రీలకు రక్షణ కల్పించాలని తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ (టీ జె యూ డి ఏ)రాష్ట్ర చైర్ పర్సన్ దుబ్యాల శ్రీనాథ్ కేంద్ర మరియు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.సోమవారం సాయంత్రం హన్మకొండలోని ఏకశిలా పార్కులో కలకత్తా ఆర్జీ కార్ ఆస్పత్రిలో అత్యాచారానికి గురై ప్రాణాలు కోల్పోయిన ట్రైనీ విద్యార్థినికి న్యాయం జరిపించాలని కోరుతూ తెలంగాణ జూనియర్ డాక్టర్లు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించి కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి ఎంజీఎం లో ప్రజలకు వైద్య సేవలు అందిస్తూనే ,డ్యూటీ ముగించుకున్న తర్వాత సమాజం లోని అన్ని వర్గాల ప్రజలను గత పది రోజులుగా చైతన్యవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ ర్యాలీలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు.) రాష్ట్ర ఉపాధ్యక్షులు , కాకతీయ యూనివర్సిటీ పీహెచ్డీ స్కాలర్ బి. నరసింహారావు పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించటంజరిగింది. ఈ కార్యక్రమంలో కాకతీయ మెడికల్ కాలేజ్ (కే.ఎం.సి)జూనియర్ డాక్టర్లు డాక్టర్ లోకేష్, డాక్టర్ కశ్యా బ్, డాక్టర్ కావ్య, డాక్టర్ నిఖిల్, డాక్టర్ దివ్య, డాక్టర్ అష్రాఫ్, డాక్టర్ అమిత్, డాక్టర్ భవ్య, డాక్టర్ నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారంలో అడ్డగోలుగా అక్రమ షెడ్డులు






**-అక్రమార్కులకు అధికారుల అండ దండలు**
**-ఫిర్యాదులు చేసినా ఉలుకు పలుకు ఉండదు**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ గాజులరామారం డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో అడ్డగోలుగా అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా గాజులరామారం చౌరస్తా నుండి కూకట్ పల్లి నియోజకవర్గం వరకు ఉన్న వరకు గల ప్రధాన రాహదారికి ఇరువైపులా కమర్శియల్ షెడ్లు వేసి వాణిజ్య వ్యాపారాలను ఏర్పాటు చేసిలక్షలు రూపాయలను వెనుకేసుకుంటున్నారు. అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు



చేపడుతున్నారని సదరు అధికారులకు సమాచారం చేరవేసినా....నేరుగా ఫిర్యాదులు చేసినా కూడా పెడచెవిన పెడుతున్న వైనం అనేక అనుమానాలకు తావీస్తుంది.

**ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు**

గాజులరామారం సర్కిల్ గాజులరామారం డివిజన్లోని పలు ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా కమర్శియల్ స్థలాల్లో అక్రమ షెడ్లను చేపడుతున్నారు. కొంతమంది నిర్మాణదారులు అందులో ఫుడ్ కోర్ట్, ఇతర షాప్ లను నిర్వహిస్తున్నారు.ఈ విషయంపై సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు గత కొన్ని రోజులుగా ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదంటే వారి వద్ద లక్షలు తీసుకుని సహకరిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. అధికారులే ఇలా అవినీతికి పాల్పడి ఒకరికి ఒక విదంగా ఇంకొకరికి ఒక విదంగా అక్రమ నిర్మాణాలకు ఆజ్యం పోస్తే ప్రభుత్వ ఖజానా నిండేది ఎలా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ షెడ్లపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




# ప్రకాష్ నగర్ లో కృష్ణాష్టమి వేడుకలు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ సోమవారం కృష్ణాష్టమి సంధర్భంగా ప్రకాశ్ నగర్ 09వ వార్డులో అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించి ఊరంతా తిరుగుతూ శ్రీ కృష్ణుని పటంతో ఉట్టిని ఊరేగించడం జరిగింది. చిన్ని కృష్ణుల వేషంలో గోపికల వేషంలో చిన్నారులు సందడి చేశారు. ఆటపాటలతో చిన్నారులు నృత్యాలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బావండ్ల పాండు, ఐలా వెంకన్న, కోల నాగరాజు, వళ్ళంల రవి, దేశిరాం, మధనాచారి, లింగయ్య, మోరబోయిన నవీన్, పోతుల శ్రీను, బూరం అంజి, నీలం సురేష్, బద్దుల శ్రీను, ప్రవీణ్, వెంకటయ్య, అశోక్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెర్లలో కుట్టుమిషిన్లు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో కుట్టుమిషిన్లు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. కన్స్ట్రక్షన్ ఇండస్ట్రీ డెవలప్మెంట్ కౌన్సిల్ మరియు తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ రంగ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో 90 రోజులు శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషిన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐలయ్య మాట్లాడుతూ ప్రతీ ఒక మహిళ ప్రతీ ఒక నైపుణ్యత రంగాలలో పాల్గొనాలని ప్రతి కుటుంబంలో జీవన నైపుణ్యాలను మెరుగు పరచాలని అన్ని రంగాలలో పాల్గొనాలని లేబర్ కార్డ్ ఉన్న ప్రతి మహిళ ఇలాంటి సదుపాయాలు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్త ప్యాక్స్ చెర్మెన్ శేఖర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి సిఐడిసి ఇంచార్జ్ హరికృష్ణ శ్రీనివాస్ మధు ట్రైనర్ చేతన్య మాజీ ప్రజాప్రతినిధులు లబ్దిదారులు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హరి హర పాఠశాల వేడుకగా శ్రీకృష్ణ జన్మాష్టమి

**-ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు**



**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి** జగద్గురువు అయినటువంటి శ్రీకృష్ణుడి జన్మదిన వేడుకల్ని హరి హర పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ , ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు లు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు తెలిపిన ధర్మ మార్గాలను పాటిస్తూ మనందరం ముందుకెళ్లాలని తెలిపారు. సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు తమ పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపల్ రమేష్ బాబు పేర్కొన్నారు.హిందువులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండగలలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఒకటి,అలాంటి కృష్ణాష్టమిని పలు పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు.పాఠశాలలో నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో బాల బాలికలు శ్రీ కృష్ణుడు,గోపికల వేషధారణతో సందడి చేశారు.శ్రీ కృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులు గోపికలు,కృష్ణుని వేషంతో ఎంతో అద్భుతంగా నృత్య ప్రదర్శన చేశారు.భగవద్గీతను లోకానికి ఉపదేశించి శ్రీకృష్ణుడు జగద్గురు సయ్యాడన్నారని,శ్రీ మహావిష్ణువు దశావతారంలో ఎనిమిదో అవతారణమే శ్రీకృష్ణ అవతారమన్నారు.ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ సుమలత, సోనియా, సుమతి, అపర్, లావణ్య, శంకరమ్మ ఉపాధ్యాయులు, విద్యార్థులు. విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవికాస్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





**తరంగాలు /సంగెం** శ్రీ కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని సోమవారం కాపుల కనపర్తి గ్రామంలో శ్రీ వికాస్ పాఠశాల ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని వేషధారణలో కొందరు పాఠశాల విద్యార్థు, గోపిక వేషధారణలో కొందరు బాలికలు అలంకరణ చేసుకొని నృత్యాలు చేస్తూ శ్రీ కృష్ణాష్టమి వేడుకలను జరుపుకున్నారు అనంతరం , ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ పెండ్యాల సురేష్ మాట్లాడుతూ కృష్ణభగవానుని జన్మదినాన్ని పురస్కరించుకొని శ్రీ కృష్ణాష్టమి వేడుకలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. మన పాఠశాలలో ప్రతీ సంవత్సరం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృంద, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం ఇప్పించిన కూసుమంచి మండల లోక్యతండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



**తరంగాలు/పాలేరు ఆర్సి:-** కూసుమంచి మండలం లోక్యాతండా కు చెందిన వడిత్య రాంబాబు వికలాంగుడు అయినప్పటికిని కుటుంబ సభ్యుల మీద ఆధారపడకుండా కూసుమంచి మండల కేంద్రంలో VBR మొబైల్ షాప్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు అనుకోకుండా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల షాప్ పూర్తిగా దగ్ధం అయింది సుమారు 5 లక్షల మేర నష్టం జరగగా రాంబాబు స్థానిక నాయకులను తెలియపరచగా లోక్యతండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వద్త్య శ్రీను నాయక్ సెట్రాం శాసనసభ సభ్యులు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి తెలియపరచగా వారు స్పందించి 50,000/- రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది.

## తండ గోపీనాథ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.గ్రామానికి చెందిన తండా గోపీనాథ్ పుట్టినరోజు సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించి కేకు కటింగ్ చేసి తినిపించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్త ప్యాక్స్ చెర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ తండా నర్సింహా జిల్లా మండల నాయకులు మరియు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు సామ నల్లారెడ్డి సుదర్శన్ వెంకన్న ఎల్లయ్య యూత్ అధ్యక్షులు రవికుమార్ లోడి నరేష్ నవీన్ రాజు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

### -వేడుకల్లో పాల్గొన్న నాయిని రాజేందర్ రెడ్డి






**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా హంటర్ రోడ్డులోని డి-కన్వెన్షన్ సెంటర్ లో, గోకుల్ నగర్ లో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ సన్నిధిలో జరిగిన శ్రీ కృష్ణాజన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మీ అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత యాదవ సోదరులను ఈ కార్యక్రమంలో కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఉదయం మేల్కొలుపు సేవలో ప్రధాన గట్టం యాదవ గొల్ల వారే అని గుర్తుకు చేశారు.గోకుల్ నగర్ లో ఎంతో అన్యోన్యంగా పార్టీలకతీతంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరుపుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.గోపికలు, కృష్ణులవేషధారణలో వచ్చిన చిన్నారులను దీవించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

### -కృష్ణుడికి పూజలు చేసి,మొదటి ఉట్టి కొట్టిన ఎమ్మెల్యే





**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హనుమకొండ 61 వ డివిజన్ ఫాతిమా నగర్ (నాన్య తండా)లో నిర్వహించిన శ్రీకృష్ణష్టమి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి భగవాన్ శ్రీ కృష్ణ పరమాత్ముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేడుకల్లో మొదట ఉట్టికొట్టి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి అనగానే ప్రతి ఇంట్లో గోపికమ్మల,చిన్ని కృష్ణుల వేశాధారణతో తల్లితండ్రులు ఎంతో సంబరపడుతారని అన్నారు.హిందూ సంస్కృతి సాంప్రదాయాలను పాటించాలని గుర్తు చేశారు.భగవాన్ శ్రీకృష్ణ పరమాత్మ భగవద్గీతలో చెప్పిన ప్రతి అంశాన్ని ఆచరణలో నడుపుతూ,రాబోయే తరానికి స్ఫూర్తిదాయకంగా ఉండాలని కోరారు. శ్రీకృష్ణుడి చల్లని చూపు ప్రజలందరికీ ఉండాలని,రాష్ట్ర ప్రజలందరికి కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు యువకులు యువకులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సంక్షేమానికి భద్రతా ప్రభుత్వ చర్యలు

### -రెవిన్యూ మంత్రి పొంగులేటి

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
గీత కార్మికుల భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో మంత్రి, గీత కార్మికులకు కాటమయ్య రక్ష కిట్ల పంపిణీ పథకాన్ని ప్రారభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కల్లు గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ఆధునిక టెక్నాలజీ తో రూపొందించిన కిట్లను ప్రభుత్వం అందజేస్తుందన్నారు. హైదరాబాద్ ఐఐటి ప్రత్యేకంగా ఇట్టి కిట్ల రూపకల్పన చేసిందని తెలిపారు. బిసి కార్పొరేషన్, ఎక్సైజ్ శాఖల ద్వారా తెలంగాణ కల్లు గీత కార్మికుల సహకార ఆర్థిక సంఘం, హైదరాబాద్ సహకారంతో సేఫ్టీ కిట్లను లబ్దిదారులకు అందజేస్తున్నట్లు మంత్రి అన్నారు.గీత కార్మికులను ఆదుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని,వారిని



ఆపద నుంచి కాపాడేందుకు ఐఐటీ నిపుణులతో 'కాటమయ్య రక్షణ కవచం(మోకులు)' సేఫ్టీ కిట్లను తయారు చేయించామని అన్నారు. కులవృత్తులకు అన్ని విధాలా చేయూత అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.బలహీనవర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తెలిపారు. కల్లు గీత కార్మికుల ప్రాణాలకు ప్రజా ప్రభుత్వం అభయ హస్తం కాటమయ్య రక్షణ కవచమని అన్నారు. ఈత,తాటి వనాల పెంపు ద్వారా గీత కార్మికుల కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.కల్లు గీత కార్మికుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని,ఇక నుంచి ఎవరూ చెట్టుపై నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రత్యేక కిట్లను తయారు చేసిందని, కాటమయ్య రక్షణ కవచం పేరిట 6 పరికరాలున్న కిట్‌ను సిద్ధం చేసిందని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూముల్లో తాటి, ఈత చెట్లు పెంచేలా చర్యలు తీసుకుంటామని, వన మహోత్సవంలో భాగంగా తాటి, ఈత చెట్ల పెంపకం చేపట్టాలని మంత్రి అన్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్లలోని రోడ్ల పక్కన, చెరువుగట్లు, కాలువ గట్ల దగ్గర తాటి, ఈత చెట్లు పెంచేలా చర్యలు తీసుకుంటామన్నారు.ప్రమాదానికి గురై మరణించిన గీత కార్మికులకు రూ. 5 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఇర్రిగేషన్ ఇఇ వెంకటేశ్వర రావు, తహాశీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ వీసీల నియామకంలో ప్రభుత్వ జాప్యం సరికాదు

**-పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి**
**-ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి**
**-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్రం లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విద్యార్థుల హామీలను వెంటనే అమలు చేయాలని అన్ని హామీలను అమలు చేస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఇచ్చిన హామీలను కూడా వెంటనే అమలు చేయాలని రాష్ట్రంలో విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి వీసీల నియామకల జాప్యం లేకుండా వెంటనే నియమించి, పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.హన్మకొండ హరిత కాకతీయలో లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శి మణికంఠ రెడ్డి ,పుట్ట లక్ష్మణ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం సమస్యలతో సతమతమవుతుందని, గురుకుల విద్యార్థుల మరణాలు బాధాకరమని గురుకులాల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించి వారికి ఉన్న సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండాలని గురుకులాల్లో జరిగిన మరణాలపై విచారణ జరిపించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నామని చెపుతున్న సిఎం వద్దే విద్యాశాఖ ఉంది కదా మరి ఎందుకు విద్యారంగానికి ఇచ్చిన హామీల అమలుకు కృషి చేయటం లేదని మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్ ప్రశ్నించారు.విద్యార్థులకు ల్యాప్ టాప్ లు,ఎలక్ట్రిక్ స్కూటీలు, అయిదు లక్షల విద్యార్థి భరోసా కార్డు లు మండలానికో ఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటు హామీలను వెంటనే అమలు చేయాలని మే 21న యూనివర్సిటీల వీసీల పదవి కాలం ముగిసిందని 15 రోజుల్లో పూర్తి స్థాయి వీసీ లను నియమిస్తామని చెప్పిన సిఎం రేవంత్ రెడ్డి ఇప్పటికీ వీసీల నియామకం చేపట్టక పోవడం సరికాదని ఇంచార్జ్ వీసీ ల వల్ల యూనివర్సిటీ లల్లో విద్యా ప్రమాణాలు తగ్గుతున్నాయని వెంటనే సెర్చ్ కమిటీ సమావేశాలు నిర్వహించి యూనివర్సిటీలకు పూర్తి విసిలను నియమించాలని కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి 500కోట్లు కేటాయించాలని పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయకుండా బిఆర్ఎస్ పూర్తి నిర్లక్ష్యం చేయడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం విడుదల చేస్తామని చెప్పి ఇప్పుడు పాతవి ,కొత్తవి అనడం సరికాదని వెంటనే ఫీజు బకాయిలు మొత్తం విడుదల చేసి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించి అద్దె భవనాల్లో కొనసాగుతున్న హాస్టళ్లకు కొత్త భవనాలు నిర్మించి పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి ప్రణీత్, కార్యదర్శి భాషబోయిన సంతోష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ రవి తేజ,జిల్లా సమితి సభ్యులు పసుల వినయ్. పాల్గొన్నారు.

# ప్రపంచవ్యాప్తంగా ఘణంగా కృష్ణాష్టమి వేడుకలు





### -ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ బ్యూరో ఆగష్టు 26,తరంగాలు/**
ప్రపంచవ్యాప్తంగా కృష్ణాష్టమి వేడుకలను సోమవారం ఘనం గా జరుపుకున్నారని ఆదిలాబా ద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శ్రీ కృష్ణాష్టమి సంద ర్భంగా సోమవారం ఇస్కాన్ టెంపుల్, యాదవ సంఘం లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రపంచ మానవాళికి తమ జీవితాన్ని ఏ విధంగా కొనసా గించాలని భగవద్గీత ఉందన్నా రు. గతంలో కేవలం కొన్ని దేశా ల్లోనే పరిమితమైన శ్రీకృష్ణాష్ట మి జన్మదిన వేడుకలు నేడు యావత్ ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో వేడుకలు జరు పుకుంటున్నారని గుర్తు చేశారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో చేపడు తున్న కార్యక్రమాలు చాలా గొ ప్పవి అని అన్నారు.ఇస్కాన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభ వంగా ఆహ్లాదకరంగా హిందూ సోదరులు వేడుకలు పాల్గొన్నా రన్నారు.మనమంత కలిసిమన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన అ వసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు. ఆ ధర్మం మనల్ని కాపా డుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు అదినాథ్ విజయ్ అశోక్ రెడ్డి, మయూర్ చంద్ర, శ్రీనివాస్ యాదవ్ ము కుంద్, విశాల్, నరేష్, శరత్, నగేష్ రెడ్డి, ముక్కెర శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# బీసీలను నిర్లక్ష్యం చేస్తే తగిన గుణపాఠం తప్పదు

-బిసి రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక ఎన్నికలు నిర్వహించొద్దు
-రాజ్యసభ సభ్యులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య



కడ్తాల్ తరంగాలు
బిజెపి పార్టీ కాంగ్రెస్ పార్టీ తదితర అన్ని పార్టీలు బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పిస్తామని బీసీ బిల్లు పెడతామని బీసీలకు 50% రిజర్వేషన్లను కల్పిస్తామని స్పష్టమైన ప్రకటన చేయాలని జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం కడ్తల్ మండలం మైసిగండి గ్రామ సమీపంలో ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ అధ్యక్షతన రాష్ట్రస్థాయి బీసీల సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేకత మార్చుకోవాలని వారి హెచ్చరించారు బీసీలకు ఏ రంగంలో కూడా ప్రజాస్వామ్య విద్య ఉద్యోగ ఆర్థిక వాటా ఇవ్వలేదన్నారు. అలాగే రాజకీయ పారిశ్రామిక జనాభా ప్రకారం వాటా ఇవ్వడం లేదు 76 సంవత్సరాలుగా బీసీలకు అన్యాయం చేశారు ఇప్పటికీ కూడా న్యాయం చేయాలని ఆలోచించడం లేదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని కులాలకు సామాజిక వర్గాలకు వారి జనాభా ప్రకారం రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కులగణన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కులగణన చేపట్టిన తర్వాతనే గ్రామపంచాయితీ, ఎంపిటిసి, జడ్పిటిసి, మండల, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని లేకుంటే బిసిలు రాజకీయంగా నష్టపోతారన్నారు. బిసిలు ఆర్థికంగా లేరనే నేపంతో గత అసెంబ్లీలో ఎన్నికలు నిన్నమొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిసిలకు టికెట్లు ఇవ్వలేదని కనీసం స్థానిక సంస్థల ఎన్నికల్లోనైనా బిసిలు పోటీ చేయడానికి అవకాశం రావాలంటే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలకు వెళ్ళాలని కోరారు. ఈసమావేశంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ, రాష్ట్ర బీసీ విద్యార్థి కన్వీనర్ దోనాదుల భాస్కర్, కడ్తల్ మండల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు పిప్పళ్ళ వేంకటేశ్, కళా మండలి చైర్మన్ రామలింగం, పెద్దయ్య యాదవ్, నందగోపాల్, రామకృష్ణ, శివకుమార్, శేఖర్, బిసి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ బోనాల ఉత్సవాలు



యాచారం తరంగాలు
నానక్ నగర్ నక్కర్త మేడిపల్లి తదితర గ్రామాలలో ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ బోనాల ఊరేగింపులు నిర్వహించి అమ్మవారికి బోనాలు మొక్కలు సమర్పించారు. ఈసందర్భంగా శివసత్తుల పునాకాలు, పోతురాజుల విన్యాసాలు డప్పుచప్పుళ్లతో మద్యాబోనాలను ఊరేగింపుగా అమ్మవారి సన్నిధికి తీసుకెళ్లారు . ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించారు.



ఇబ్రహీంపట్నం గొర్రె పొట్టేలతో పోచమ్మ వారి ర్యాలీ ఈ ర్యాలీ లో పాల్గొన్నా ఇబ్రహీంపట్నం మున్సిపల్ బీజేపీ కౌన్సిలర్ ముత్యాల భాస్కర్, బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తకు 10,000/- ఆర్థిక సాయం అందించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

-ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి తరంగాలు
ఈరోజు కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన ఉప్పల వెంకటేష్ అనుచరుడు, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పెరుమాళ్ళ కృష్ణ (అల్లుడు కృష్ణ) బైక్ వెళ్తుండగా ప్రమాదవశాత్తు కింద పడి గాయాలు అయిన విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ & బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ వెంటనే ఫోన్ ద్వారా పెరుమాళ్ళ కృష్ణతో మాట్లాడి, ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని అండగా ఉంటామని చెప్పి,తక్షణం ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం 10,000/- ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం, బిఆర్ఎస్వీ కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రామకృష్ణ, శేఖర్ గౌడ్, బిఆర్ఎస్వి ఉపాధ్యక్షుడు నాగరాజు, గణేష్, పాండు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాల ఉత్సవాలు



కడ్తాల్, ఆగస్టు తరంగాలు
కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీ పోచమ్మ అమ్మవారి బోనాలు ఘనం గా నిర్వహించారు. ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు , గ్రామ నాయకులు ఉదయం 5 గం.లకు అభిషేక కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల పండుగ ఉత్సవాల్లో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు.
పోచమ్మ దేవావలయ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అభిషేకానంతరం అనంతరం మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గంప వేంకటేశ్ గుప్తా, టీ పిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటిసి దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపిపి బావండ్ల పల్లి ఆనంద్, మాజీ సర్పంచ్ గుడురు లక్ష్మీనరసింహారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నరసింహా, మాజీ ఎంపిటిసి గుడురు శ్రీనివాస్ రెడ్డి, గుడురు భాస్కర్ రెడ్డి,బిక్య నాయక్, బిచ్చ నాయక్, యాదగిరి రెడ్డి, జంగిర్ బాబా, వేణుగోపాల్, ఉత్సవ కమిటి చైర్మన్ సత్యం యాదవ్, ఉత్సవ కమిటీ సభ్యులు చేగురి రాములు, మాలె మల్లేష్ గౌడ్, కార్తీక్ ముదిరాజ్, రామచంద్రనాయక్, గ్రామ పెద్దలు భాస్కర్ రెడ్డి, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐక్యవేదిక అధ్యక్షుడు ఎర్రోళ్ల రాఘవేందర్, యాదయ్యగౌడ్, శేఖర్ రెడ్డి, రవి, వెంకటేష్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే ప్రత్యేక భేటీ

-నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై ప్రత్యేక చర్చ



వనపర్తి తరంగాలు
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సోమవారం సెక్రటరీయేట్ లోని ముఖ్యమంత్రి ఛాంబర్ లో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు వనపర్తి నియోజకవర్గ పరిధిలో చేపట్టే పలు అభివృద్ధి అంశాలపై చర్చించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగా ఇటీవల ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా DCCB చైర్మన్ తనను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు పూర్తిస్థాయిలో సహకరించిన ముఖ్యమంత్రి కి విష్ణువర్ధన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. DCCB చైర్మన్గా తనకు అప్పజెప్పిన బాధ్యతలను విస్మరించకుండా సహకార సంఘాల బలోపేతానికి, అన్నదాతలకు అందజేసే రుణ ప్రక్రియలోను ఎక్కడ ఇబ్బందులు లేకుండా తన వంతు బాధ్యతను నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు.

## మాల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



యాచారం తరంగాలు
శ్రీకృష్ణ జయంతి సందర్భంగా మాల్ లో ఇస్కాన్ సంస్థ వారు దేవేందర్ దాస్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మురళి, PRG ఫౌండేషన్ సభ్యులు ప్రొద్దుటూరి . రమణ గుప్త , రవిందర్ గుప్త , సురేందర్ గుప్త తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .

## జిల్లా మంత్రి జూపల్లి తో ఎంఎల్ఏ సమాలోచనలు



వనపర్తి (తరంగాలు
ఉమ్మడి పాలమూరు జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సోమవారం రాష్ట్ర సచివాలయంలోని మంత్రి ఛాంబర్ లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గంలో చేపట్టిన పర్యాటక కేంద్రాల అభివృద్ధిపై వారు చర్చించుకున్నారు. అనంతరం ఇటీవల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా DCCB చైర్మన్గా ఎన్నికైన విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో మంత్రిని కలిసి తన ఎన్నికలకు పూర్తిస్థాయిలో సహకరించినందుకు శాలువా, పుష్పగుచ్ఛంతో మంత్రి ని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు జిల్లాలోని పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. జిల్లాలోని సహకార సంఘాల బలోపేతానికి, రైతన్నలకు రుణ మంజూరి పట్ల తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఘనంగా గోకులాష్టమి వేడుకలు




కుత్బుల్లాపూర్ తరంగాలు
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కృష్ణాష్టమి సందర్భంగా శ్రీ కృష్ణ యాదవ సమితి వారు నిర్వహించిన శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి మరియు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తో కలిసి టిపిసిసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



వనపర్తి తరంగాలు
వనపర్తి జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చిన్ని కృష్ణులు, ముద్దు లోలికే గోపికమ్మ వేషాధారణలో అలరించారు. పిల్లల కళానైపుణ్యాలను ప్రబంధకారిని అధ్యక్షుడు మరిడి బద్రీనాథ్, వనపర్తి జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ, ఎల్లా భాస్కర్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



యాచారం మండలం తక్కళ్లపల్లి SRH ఫార్మ్టీ ఫామ్ లో శ్రీకృష్ణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



కుత్బుల్లాపూర్,తరంగాలు
దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో : గండి మైసమ్మ నుండి మేడ్చల్ వెళ్లే దారిలో, పెద్ద మసీదు ముందు గుర్తుతెలియని వృద్ధుని మృతదేహం గుర్తించిన స్థానికులు పోలీస్ వారికి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని,గాంధీ మార్చురికి తరలించారు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న దుండిగల్ పోలీసులు.

# బిజినెస్

## గ్రామీణ ప్రజల కోసం ఆర్బీఐ కొత్త చర్య.. ఇక తక్కువ వడ్డీకే వేగంగా లోన్స్..!!



భారతీయ చెల్లింపుల్లో డిజిటల్ రెవల్యూషన్ తీసుకొచ్చిన యూపీఐ మాదిరిగానే రుణాలను పొందటం కోసం మరో కొత్త టెక్నాలజీని ప్రజలకు చేరువచేయాలని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా చూస్తోంది. ఈ క్రమంలోనే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ అనే సాంకేతిక ప్లాట్‌ఫారమ్‌ను ప్రవేశపెట్టింది. యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ ప్రధానంగా దేశంలోని గ్రామీణ, చిన్న రుణగ్రహీతలకు క్రెడిట్ పంపిణీని వేగవంతం చేసేందుకు ఇది దోహదపడుతుందని గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. వ్యవసాయం మరియు రుణగ్రహీతలకు వివిధ రంగాల్లో రుణాలకు ఉన్న పెద్ద డిమాండ్‌ను తీర్చగలదని అన్నారు. ఈ ప్లాట్‌ఫారమ్ బహుళ డేటా సర్వీస్ ప్రొవైడర్ల నుంచి రుణదాతల వరకు వివిధ రాష్ట్రాల భూ రికార్డులతో సహా డిజిటల్ సమాచార ప్రవాహాన్ని సులభతరం చేస్తుందన్నారు. ఈ ప్లాట్‌ఫారమ్‌ను త్వరలో దేశవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు దాస్ తెలిపారు. క్రెడిట్ యాక్సెస్‌ను సులభతరం చేయడానికి ఆర్‌బిఐ గత సంవత్సరం పబ్లిక్ టెక్ ప్లాట్‌ఫారమ్ రూపంలో పైలట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఇది కేవలం కొన్ని నిమిషాల్లో క్రెడిట్ లేదా లోన్‌లను సులభతరం చేయడానికి రుణదాతలకు డిజిటల్ సమాచారాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. గతంలో తీసుకొచ్చిన యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ చెల్లింపుల పర్యావరణ వ్యవస్థను మార్చినట్లే.. త్వరలో పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానున్న కూడా లెండింగ్ ల్యాండ్‌స్కేప్‌ను మారుస్తుందని శక్తికాంత దాస్ విశ్వాసం వ్యక్తం చేశారు. బెంగళూరులో జరిగిన డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పై జరిగిన గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన గవర్నర్ సెంట్రల్ బ్యాంక్ బ్యాంకింగ్ సేవలను డిజిటలైజేషన్ చేయడంలో ఇది భాగమని చెప్పారు. సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ క్రమంగా విడుదల చేయబడుతున్నాయి. ఇది భారత డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రయాణంలో ఒక విప్లవాత్మక అడుగని పేర్కొన్నారు. కొత్తగా తీసుకొస్తున్న సాంకేతికత రుణగ్రహీతలు విస్తృతమైన డాక్యుమెంటేషన్ అవసరం లేకుండానే సజావుగా క్రెడిట్ డెలివరీ, వేగవంతమైన టర్నరౌండ్ సమయాన్ని పొందేందుకు వీలు కల్పిస్తుందని ఆర్బీఐ గవర్నర్ వెల్లడించారు.

## మారుతి ఫ్రాంక్స్, టాటా నెక్సాన్ లకు పోటీగా స్కోడా కైలాక్.. వచ్చే ఏడాది ఆవిష్కరణ..!

గతంతో పోలిస్తే ప్రస్తుతం ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇంతకుముందు కారు కొంటే లగ్జరీగా భావించే వారు. కానీ ఇప్పుడు దాదాపు ప్రతి ఒక్కరూ కారు కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. కార్ల తయారీ సంస్థలు సైతం కస్టమర్ల ఆకాంక్షలకు అనుగుణంగా అనునిత్యం కొత్త ఫీచర్లతో సరికొత్త మోడల్ కార్లు తీసుకొస్తున్నాయి. కరోనా తర్వాత ఎస్‌యూవీ కార్లపైన ప్రతి ఒక్కరూ మనస్సు పారేసుకుంటున్నారు. ఈ క్రమంలో కార్ల తయారీ సంస్థలు ఎస్‌యూవీల తయారీలో పోటాపోటీగా దూసుకెళ్తున్నాయి. ఈ పోటీలోకి జెక్ రిపబ్లిక్ కార్ల తయారీ సంస్థ స్కోడా వచ్చి చేరుతోంది. భారత్ మార్కెట్లో త్వరలో సబ్ కంపాక్ట్ ఎస్‌యూవీ కారును ఆవిష్కరించేందుకు సిద్ధమైంది. వచ్చే ఏడాది ఆవిష్కరించనున్న సబ్ కంపాక్ట్ ఎస్‌యూవీ కారుకు కైలాక్ అని నామకరణం చేసింది. ఇందుకోసం కస్టమర్ల నుంచి అభిప్రాయాలు సేకరించిన స్కోడా..



సంస్కృతం అనే అర్థం వచ్చేలా కైలాక్ అని పేరు పెట్టింది. మారుతి సుజుకి ఫ్రాంక్స్ , టాటా నెక్సాన్ హ్యుండాయ్ వెన్యూ కియా సోనెట్ మహీంద్రా ఎక్స్‌యూవీ 300 వంటి పాపులర్ మోడల్ కార్లకు స్కోడా కైలాక పోటీ ఇవ్వనున్నది. ఈ కారు ధర రూ.8 లక్షల నుంచి రూ.14 లక్షల (ఎక్స్ షోరూమ్) మధ్య పలుకుతుందని భావిస్తున్నారు. కుషాక్ , స్లావియా సెడాన్ వంటి కార్లు తయారు చేసిన ఎంక్యూబీ -ఏఓ-ఐఎన్ ప్లాట్ ఫామ్ మీదే తాజా స్కోడా కైలాక్ తయారవుతుంది. స్ప్లిట్ హెడ్ ల్యాంప్ సెటప్, ఎల్ఈడీ డే టైం రన్నింగ్ లైట్స్ (డీఆర్ఎల్స్), రూఫ్ రెయిల్స్, రాప్ రౌండ్ టెయిల్ ల్యాంప్స్ వంటి ఫీచర్లు ఉంటాయి. అయితే ఇంటీరియర్ ఫీచర్లు ఏమేం ఉంటాయన్న సంగతి వెల్లడించలేదు. స్కోడా కైలాక్ కారు 1.0 లీటర్ల టీఎస్ఐ టర్బో పెట్రోల్ ఇంజిన్ తో వస్తోంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 115 హెచ్పీ, 178 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా 6-స్పీడ్ టార్క్ కన్వర్టర్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్లలో వస్తుందని భావిస్తున్నారు.

## గౌతమ్ అదానీ భారీ ప్లాన్.. లోన్స్ విషయంలో గుజరాతీ అతితెలివి..!!

దేశంలోని అతిపెద్ద వ్యాపార సామ్రాజ్యాల్లో గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ కూడా ఉంది. గ్రూప్ వ్యాపారాలపై కొన్ని వివాదాలు వచ్చినప్పటికీ వాటిని విజయవంతంగా అదానీ ఎదుర్కొని ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో అదానీ గ్రూప్ మొత్తం అప్పుల్లో దేశీయ బ్యాంకులు, ఆర్థిక సంస్థల వాటా 36 శాతానికి పెరగటం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అదానీ గ్రూప్ వేగవంతమైన వృద్ధితో పాటు వ్యాపార సామ్రాజ్య రుణం కూడా పెద్ద ఎత్తున పెరుగుతోంది. ముఖ్యంగా అదానీ గ్రూప్ తన కంపెనీల షేర్లను తనఖా పెట్టి దేశీయ బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి రుణాలు తీసుకోవడం గత 2 ఏళ్లుగా ఒక ముఖ్యమైన సమస్యగా పరిగణించబడుతోంది. ఇలాంటి తరుణంలో ప్రస్తుతం దేశీయ రుణాలు దాదాపు 36 శాతం పెరిగాయని గణాంకాలు చెబుతున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో అదానీ గ్రూప్ మొత్తం రుణాలు 5 శాతం వరకు పెరిగినట్లు తెలుస్తోంది. భవిష్యత్తు



వృద్ధికి అనుగుణంగా అదానీ గ్రూప్ లోని కొన్ని కంపెనీల్లో కొనసాగుతున్న భారీ పెట్టుబడులు రుణభారాన్ని పెంచుతున్నాయి. మార్చి 31, 2024 చివరి నాటికి భారతీయ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు అదానీ గ్రూప్‌కు మొత్తం రూ.88,100 కోట్ల రుణాలున్నాయి. ఇది అదానీ గ్రూప్ మొత్తం రుణమైన రూ.2,41,394 కోట్లులో 36 శాతానికి సమానమైనవిగా చెప్పుకోవచ్చు. అలాగే గ్రూప్ రుణాల విషయంలో మార్చి 31, 2023 డేటాను పరిశీలిస్తే.. దేశీయ ప్రైవేట్-పబ్లిక్ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు అదానీ గ్రూప్‌కు దాదాపు రూ.70,213 కోట్ల రుణాలు ఇచ్చాయి. అప్పట్లో గ్రూప్ మొత్తం రుణ భారం రూ.2,27,248 కోట్లుగా ఉంది. అంటే మొత్తం రుణాల్లో అప్పుడు దేశీయ సంస్థల వాటా 31 శాతంగా ఉంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్‌లతో సహా బ్యాంకులు అదానీ గ్రూప్‌కు అదనపు రుణాలు మంజూరు చేశాయి. హిండెన్‌బర్గ్ ఆరోపణలతో ఈ రుణాలపై కొంత ఆందోళనలు కూడా ఉన్నాయి.

## రోహిత్ వేలానికొస్తే రికార్డులు గల్లంతే.. ఫ్రాంచైజీల కన్ను అతడిమీదే..

వచ్చే ఏడాది జరుగబోయే ఇండియన్ ప్రీమియర్ మెగా వేలం ఆసక్తికరంగా మారనుంది. ఇప్పటికే హెడ్‌కోచ్‌లను మార్చిన ఫ్రాంచైజీలు ఐపీఎల్ టైటిల్ కల తీర్చే కెప్టెన్ కోసం ఎన్ని కోట్లు అయినా ఖర్చు పెట్టేందుకు సిద్ధమవుతున్నాయి. ఈసారి మెగా వేలంలో రికార్డు ధర పలికేవాళ్ల జాబితాలో ముంబై ఇండియన్స్ మాజీ సారథి రోహిత్ శర్మ పేరు వినిపిస్తోంది. తాజాగా పంజాబ్ కింగ్స్ క్రికెట్ డెవలప్‌మెంట్ హెడ్ సంజయ్ బంగర్ సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు. రోహిత్ శర్మ వేలానికి వస్తాడా? లేదా? అనే విషయంలో స్పష్టత కోసం మేము ఎదురుచూస్తున్నాం. రోహిత్‌ను ముంబై అట్టిపెట్టుకుంటుందా? లేదా? అనేది తెలియాలి. నేను ఒకప్పుడు రోహిత్‌తో దక్కన్ చార్జర్స్ కు ఆడాను. ఇప్పుడు అతడు ముంబై ఆటగాడు. అతడు గనుక ఆక్షన్‌లో ఉంటే ఫ్రాంచైజీలు పోటీ పడుతాయి. హిట్‌మ్యాన్ అందరికంటే అత్యధిక ధర పలికే



ఆవకాశం ఉంది. అప్పుడు మా పర్స్‌లో ఎంత డబ్బు ఉంటుందో చూసుకొని ఆలోచిస్తాం' అని బంగర్ తెలిపాడు ముంబైని ఐదు సార్లు విజేతగా నిలిపిన రోహిత్ కోసం ఢిల్లీ క్యాపిటల్స్ లక్నో సూపర్ జెయింట్స్ లు కూడా కాచుకొని ఉన్నాయి. హిట్‌మ్యాన్‌ను దక్కించుకునేందుకు రూ.50 కోట్లు అయినా వెచ్చించేందుకు ఈ రెండు ఫ్రాంచైజీలు రెడీగా ఉన్నాయని సమాచారం. రెవ్ స్పోర్ట్స్‌కు చెందిన రోహిత్ జుగ్లన్ విశ్లేషణ ప్రకారం.. మెగా వేలానికి ముందే రోహిత్ శర్మను కొనేందుకు పలు జట్లు ఆసక్తి చూపిస్తున్నాయి. అయితే.. ఢిల్లీ క్యాపిటల్స్ అతడి కోసం ఏకంగా రూ.50 కోట్లు దాచి పెట్టుకుంది. రిషభ్ పంత్ ను వదిలేసే ఆలోచనలో ఉన్న ఢిల్లీ రోహిత్‌ను ఎలాగైనా తమ కెప్టెన్‌గా నియమించుకోవాలని భావిస్తోంది. మరోవైపు కేఎల్ రాహుల్ పై నమ్మకం కోల్పోయిన లక్నో సూపర్ జెయింట్స్ సైతం రోహిత్ శర్మపై గురి పెట్టింది. రోహిత్ ఓకే చెప్పడమే ఆలస్యం రూ.50 కోట్లు చెల్లించేందుకు రెడీగా ఉన్నాయి ఈ రెండు ఫ్రాంచైజీలు. 17వ సీజన్‌లో హార్దిక్ పాండ్యా సారథ్యంలో ఆడిని హిట్‌మ్యాన్ ఫ్రాంచైజీ మారనున్నాడనే వార్తలు వైరల్ అవుతున్నాయి. టీమిండియా 13 ఏండ్ల పొట్టి ప్రపంచ కప్ కలను నిజం చేసిన అతడిని ఢిల్లీ, లక్నోలలో ఏ జట్టు సొంతం చేసుకుంటుందో చూడాలి.

## బంగ్లాదేశ్‌కు భారీ షాక్.. సీనియర్ ఆల్‌రౌండర్‌కు జరిమానా

పాకిస్థాన్‌పై తొలి టెస్టు విజయోత్సాహంలో ఉన్న బంగ్లాదేశ్ కు భారీ షాక్. ఇప్పటికే హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఆల్‌రౌండర్ షకీబుల్ హసన్ కు జరిమానా పడింది. రావల్పిండి టెస్టు లో అతడు ఐసీసీ నియమావళిని ఉల్లంఘించడమే అందుకు కారణం. ఆట ఆఖరోజైన ఆదివారం షకీబ్ బంతిని పాక్ ఆటగాడు మహ్మద్ రిజ్వాన్ పైకి విసిరాడు. ఆ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న మ్యాచ్ రిఫరీ ఐసీసీకి ఫిర్యాదు చేశాడు. దాంతో, షకీబ్‌కు మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత పడింది. అసలేం జరిగిందంటే..? రావల్పిండి టెస్టులో బంగ్లాదేశ్ విజయానికి ఆరు వికెట్లు అవసరమైన దశలో షకీబ్ బంతి అందుకున్నాడు. అప్పటికీ పాక్ స్కోర్ 103-4.ఆ సమయంలో క్రీజులో మహ్మద్ రిజ్వాన్(18), నాన్ స్ట్రయికింగ్‌లో అబ్దుల్లా(37) ఉన్నారు. ఇక రనప్ పూర్తి చేసి షకీబ్ బంతిని



విసిరేందుకు సిద్ధమయ్యాడు. అయితే బంతిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా లేని పక్కకు జరిగాడు. దాంతో, చిర్రెత్తుకొచ్చిన షకీబ్ బంతిని రిజ్వాన్ తల మీదుగా వికెట్ కీపర్ వైపు విసిరాడు.

### ముష్ఫికర్ రహీమ్(191)

ఊహించని పరిణామంతో షాక్ తిన్న అంపైర్ ఇదేంటీ.. ఏం చేస్తున్నావ్ అంటూ షకీబ్ తీరును తప్పు పట్టాడు. అంతేకాదు ఆ బంతిని రద్దు చేస్తున్నట్టు ప్రకటించాడు. మ్యాచ్ అనంతరం షకీబ్ దురుసు ప్రవర్తనను ఐసీసీ దృష్టికి తీసుకెళ్లాడు. షకీబ్ వీడియో పరిశీలించిన ఐసీసీ క్రమశిక్షణ కమిటీ అతడు నియమాలను ఉల్లంఘించినట్టు తేల్చింది. అందుకు శిక్షగా అతడికి మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధించింది.

### ఆ ఇద్దరూ అదరగొట్టగా..

స్వదేశంలో ఉద్రిక్త పరిస్థితుల నడుమ పాకిస్థాన్ పర్యటనకు వచ్చిన బంగ్లాదేశ్ జట్టు చరిత్ర సృష్టించింది. నజ్ముల్ హుసేన్ శాంటో సారథ్యంలోని బంగ్లా.. పాకిస్థాన్‌పై టెస్టుల్లో తొలి విజయం నమోదు చేసింది. ఆద్యంతం ఉత్కంఠ రేపిన రావల్పిండి టెస్టులో బంగ్లాదేశ్ 10 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. సీనియర్ ఆటగాడు ముష్ఫికర్ రహీమ్(191) సూపర్ సెంచరీకి.. యువ ఆల్‌రౌండర్ మెహిదీ హసన్ మిరాజ్(77, 4/21) ఆల్‌రౌండ్ షో తోడవ్వడంతో పాకిస్థాన్‌కు ఓటమి తప్పలేదు.

# స్పోర్ట్స్

## బీసీసీఐకి కొత్త కార్యదర్శి.. జై షా వారసుడు అతడేనా?..



భారత క్రికెట్ నియంత్రణ మండలి సెక్రటరీ జై షా ఐసీసీ అధ్యక్ష ఎన్నికలపై దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఐసీసీ కొత్త బాస్‌గా షా ఎన్నిక ఏకగ్రీమవ్వడం ఖాయమని సమాచారం. ఈ నేపథ్యంలో జై షా వారసుడు ఎవరు? అనే చర్చ మొదలైంది. అయితే.. ఢిల్లీ క్రికెట్ సంఘం అధ్యక్షుడు రోహన్ జైట్లీ సెక్రటరీ రేసులో అందరికంటే ముందున్నాడని టాక్. మాజీ ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ కుమారుడైన రోహన్ బీసీసీఐ తదుపరి సెక్రటరీగా బాధ్యతలు చేపట్టడం లాంఛనమే అని వార్తలు వినిపిస్తున్నాయి. 2021లో డీసీఏకు జరిగిన ఎన్నికల్లో రోహన్ 1,658 ఓట్లు సాధించి సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ పై గెలుపొందాడు. అంతర్జాతీయ క్రికెట్ మండలి అధ్యక్ష ఎన్నికలకు వేళైంది. త్వరలోనే ఐసీసీ సభ్య దేశాలు కొత్త నాయకుడిని ఎన్నుకోనున్నాయి. ప్రస్తుతం అధ్యక్షుడిగా కొనసాగుతున్న గ్రెగ్ బార్‌క్లే పదవీ కాలం నవంబర్‌లో ముగియనుంది. ఇప్పటికే రెండు పర్యాయాలు ఈ పదవిలో ఉన్న గ్రెగ్ ఇక వైదొలగాలని భావిస్తున్నాడు. అందువల్ల కొత్త బాస్ ఎంపిక అనివార్యమైంది. ఐసీసీ పీఠంపై జై షా కన్నేశాడని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ అతడు పోటీలో నిలిస్తే కొత్త చీఫ్ ఎన్నిక ఏకగ్రీవం కావడం పక్కా అంటున్నారు విశ్లేషకులు. ఐసీసీ అధ్యక్షపదవి కోసం నామినేషన్ వేసేందుకు ఆగస్టు 27వ తేదీ ఆఖరు. ఆలోపు ఆశావహులు తమ నామినేషన్లు పంపాలి. ఆ తర్వాత ఓటింగ్ ద్వారా కొత్త అధ్యక్షుడిని ఎన్నుంటారు. అయితే.. అందరి కళ్లు బీసీసీఐ సెక్రటరీ జై షా మీదే ఉన్నాయి. ఆసియా క్రికెట్ కౌన్సిల్ చైర్మన్‌గా కొనసాగుతున్న షా ఎన్నికల్లో ఏకపక్షంగా గెలుస్తాడని కొందరు అంటున్నారు. కానీ, ఈ వార్తలపై బీసీసీఐ కార్యదర్శి మాత్రం ఇంకా నోరు మెదపడంలేదు.




## క్రిస్మస్ కానుకగా డిసెంబర్‌లో గేమ్‌ఛేంజర్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ దాదాపు పూర్తి అయినట్టు తెలుస్తోండగా.. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కాగా ఈ చిత్రం విడుదలకు సంబంధించి ఏదో ఒక వార్త నెట్టింట హల్ చల్ చేస్తూనే ఉంది. గేమ్ ఛేంజర్ రిలీజ్ డేట్‌పై ఎప్పుడు క్లారిటీ వస్తుందా అని డైలామాలో ఉండిపోయిన అభిమానుల కోసం ఆసక్తిక వార్త ఒకటి ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. రాంచరణ్ పీఆర్ టీం ప్రకారం గేమ్ ఛేంజర్ ఈ ఏడాది క్రిస్మస్ కానుకగా డిసెంబర్‌లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటివరకు వచ్చిన వార్తలను కొట్టిపారేస్తూ.. తాజాగా ఇచ్చిన సమాచారంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. విడుదల తేదీపై ఇక అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని తెలియడంతో ఆనందంలో ఎగిరిగంతేస్తున్నారు అభిమానులు. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీలో రాంచరణ్ కథానుగుణంగా తండ్రీ కొడుకులుగా కనిపించబోతున్నట్టు తెలుస్తోండగా.. తండ్రి పాత్రకు జోడీగా అంజలి కనిపించనుందట. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తుండగా.. పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తున్నాడు. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్నారు.

## డిఫరెంట్ రోల్స్ కావాలంటున్న లేడీ పవర్ స్టార్ సాయి పల్లవి



మోస్ట్ సక్సెస్‌ఫుల్ హీరోయిన్ సాయి పల్లవి, ఇప్పుడు మల్టీ టాలెంటెడ్ అని ప్రూవ్ చేసుకునేందుకు రెడీ అవుతున్నారు. ప్రజెంట్ హీరోయిన్‌గా సౌత్, నార్త్ ఇండస్ట్రీలను కవర్ చేస్తున్న ఈ బ్యూటీ త్వరలో తనలోని మరో షేడ్ చూపించాలనుకుంటున్నారు. అందుకోసం ఆల్రెడీ మేకర్స్‌ను రిక్వెస్ట్ చేస్తున్నారు. మాలీవుడ్ మూవీతో మంచి గుర్తింపు తెచ్చుకున్న సాయి పల్లవి.. తరువాత తమిళ, తెలుగు ఇండస్ట్రీల్లో కూడా మంచి క్రేజ్ సొంతం చేసుకున్నారు. కమర్షియల్ సినిమాలు చేసినా.. నటిగా తనకు గుర్తింపు తీసుకువచ్చే పాత్రలు మాత్రమే సెలెక్ట్ చేసుకుంటూ.. నేచురల్ బ్యూటీ అన్న ట్యాగ్ సొంతం చేసుకున్నారు. ఆ మధ్య సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చిన మలబార్ బ్యూటీ, మళ్లీ బిజీ అవుతున్నారు.ప్రస్తుతం తెలుగులో పాన్ ఇండియా మూవీ తండేల్‌లో నాగచైతన్యకు జోడిగా నటిస్తున్నారు. ఆమిర్ ఖాన్ కొడుకు జునైద్ ఖాన్ హీరోగా తెరకెక్కుతున్న రొమాంటిక్ మూవీతో బాలీవుడ్ ఎంట్రీ కూడా ఇస్తున్నారు.మోస్ట్ అవెయిటెడ్ రామాయణంలో సీత పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటి వరకు ఎక్కువగా లేడీ ఓరియంటెడ్ సినిమాలు, కమర్సియల్ సినిమాల్లోనూ పర్ఫెమెన్స్‌కు స్కోప్ ఉన్న పాత్రల్లోనే నటించారు సాయి పల్లవి. అందుకే అప్ కమింగ్ సినిమాల విషయంలో కాస్త కొత్తగా ట్రై చేయాలనుందంటున్నారు. అవకాశం వస్తే ఫుల్‌లెంగ్త్ కామెడీ, యాక్షన్ రోల్స్ చేయాలన్నది సాయి పల్లవి కోరికట.అంతేకాదు నటిగా ఇంత బిజీగా కొనసాగుతూనే కెప్టెన్సీ బాధ్యతలు కూడా తీసుకునే ఆలోచనలో ఉన్నారు ఈ బ్యూటీ. తనకు డైరెక్షన్ చేయాలనుందన్న సాయి పల్లవి, అందుకు కథ కూడా సిద్ధం చేసుకుంటున్నానని చెప్పారు.




## ప్రభాస్‌తో మళ్లీ పని చేయాలనుంది

### ఈశ్వర్ హీరోయిన్ శ్రీదేవి


ప్రభాస్ హీరోగా గ్రాండ్ ఎంట్రీ ఇచ్చిన చిత్రం ఈశ్వర్. శ్రీదేవి విజయ్‌కుమార్ హీరోయిన్‌గా నటించింది. టాలీవుడ్ యాక్టర్ నారా రోహిత్ నటిస్తున్న తాజా చిత్రం 'సుందరకాండ' వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వృతి వాఘని హీరోయిన్‌గా నటిస్తుండగా.. శ్రీదేవి విజయ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ మూవీ టీజర్ లాంచ్ సందర్భంగా తెలుగు మీడియాతో చిట్ చాట్ చేసింది శ్రీదేవి. చాలా కాలం తర్వాత తెలుగు సినిమాలో నటిస్తోన్న ఈ భామ తన కోస్టార్ ప్రభాస్ గురించి చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. సూపర్ పాపులారిటీ, స్టార్ డమ్ సంపాదించినప్పటికీ ప్రభాస్ క్యారెక్టర్‌లో ఎలాంటి మార్పు రాలేదని చెప్పింది. ఎవరూ అందుకోలేని స్టార్‌డమ్‌తో విజయవంతమైన ప్రయాణాన్ని కొనసాగించడం పట్ల సంతోషం వ్యక్తం చేసింది శ్రీదేవి. అంతేకాదు సరైన అవకాశమొస్తే ప్రభాస్‌తో మళ్లీ కలసి పనిచేయాలని ఉందని చెప్పుకొచ్చింది. శ్రీదేవి తనకు ఈశ్వర్ రీరిలీజ్ అయితే చూడాలని కూడా ఉందంటూ చెప్పింది. ఇంకేంటి మరి రానున్న రోజుల్లో అన్నీ కుదిరితే ఈశ్వర్ కాంబినేషన్‌ను మరోసారి చూడొచ్చన్నమాట. మరి ఈశ్వర్ కాంబోలో సిల్వర్ స్క్రీన్‌పై ప్రజెంట్ చేసేదెవరో చూడాలి.

## చిత్రీకరణ దశలో ముఫాసా': ది లయన్ కింగ్'



### తెలుగు ట్రైలర్‌లో ముసాఫాకు మహేశ్ డబ్బింగ్

ప్రముఖ హాలీవుడ్ నిర్మాణసంస్థ డిస్నీ తెరకెక్కిస్తున్న 'ముఫాసా': ది లయన్ కింగ్' ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఆరోన్ స్టోన్, కెల్విన్ హ్యారిసన్ జూనియర్ తదితరులు నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో కీలకమైన ముఫాసా పాత్రకు మహేశ్ బాబు డబ్బింగ్ చెప్పారు. అప్పుడప్పుడు ఈ చల్లని గాలి.. నా ఇంటి నుంచి వచ్చే జ్ఞాపకాలను గుర్తుచేస్తున్నట్టు అనిపిస్తుంది. అంతలోనే అవి మాయమవుతున్నాయని అంటూ మహేశ్ చెప్పే డైలాగ్‌లు ఆకట్టుకునేలా ఉన్నాయి. అద్భుతమైన విజువల్స్‌తో మహేశ్ డైలాగ్స్‌తో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఈ మేరకు మహేశ్ ట్వీట్ చేశారు. 'ముఫాసా'కు వాయిస్ ఓవర్ ఇవ్వడంపై మహేశ్ ఆనందం వ్యక్తంచేశారు. మనకు తెలిసిన, ఇష్టపడే పాత్రకు కొత్త అంకం. తెలుగులో 'ముఫాసా'కు వాయిస్‌ని అందించినందుకు చాలా సంతోసంగా ఉంది. ఈ క్లాసిక్‌కి నేను విపరీతమైన అభిమానిని కావడంతో ఇది నాకెంతో ప్రత్యేకంగా ఉంది' అని ట్వీట్‌లో పేర్కొన్నారు. భారీ బ్జడెట్‌తో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా హిందీ వెర్షన్‌లో ముఫాసా పాత్రకు షారుక్‌ఖాన్ , ముఫాసా చిన్నప్పటి పాత్రకు ఆయన తనయుడు అబ్రం వాయిస్ ఓవర్ అందించారు. ముఫాసాకు అద్భుతమైన వారసత్వం ఉంది. అడవికి అతడే రారాజుగా ఉంటాడు. ఒక తండ్రిగా ఆ పాత్ర నా మనసుకు చేరువైంది. బాల్యం నుంచి రాజుగా ఎదగడం వరకూ ముఫాసా జీవితం ఎలా సాగిందనే విషయాన్నిఈ సినిమా చెబుతుంది. 2019లో వచ్చిన 'ది లయన్ కింగ్' తర్వాత మరోసారి ఈ పాత్ర కోసం వర్క్ చేయడం ప్రత్యేకంగా ఉంది. మరీ ముఖ్యంగా నా పిల్లలతో కలిసి వర్క్ చేయడం ఆనందంగా అనిపిస్తుందని షారుక్ తెలిపారు. ఇందులోని సింబా పాత్రకు షారుక్ పెద్ద తనయుడు ఆర్యన్ ఖాన్ వాయిస్ ఇచ్చారు.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**